
నల్లగొండ
# వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
గురువారం 23, అక్టోబర్ 2025 16 పేజీలు





2వ పేజీలో..

## నిరుద్యోగ సమస్య నిర్మూలనకు కట్టుబడ్డ ప్రభుత్వం

ప్రణాళిక బద్ధంగా ఉపాధి అవకాశాల కల్పన

నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపడమే లక్ష్యం

దేశానికి సవాల్ గా నిలిచిన నిరుద్యోగ సమస్య

మెఘా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి : మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి



## శివకేశవులకు ప్రీతికరం.. కార్తీక మాసం

భక్తిశ్రద్ధలతో అభిషేకాలు

మేళ్లచెరువు శివాలయంలో నిర్వహించిన గోపూజ, రుద్రాభిషేకాలు

ఆలయాల్లో ఆకాశ దీపోత్సవం నిర్వహణ

ప్రత్యేక పూజలు అందుకున్న యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి

మట్టపల్లి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో భక్తిశ్రద్ధలతో అభిషేకాలు

హుజూర్నగర్, బూరుగడ్డ, కీతవారిగూడెం, పిల్లలమర్రి ఆలయాల్లో కార్తీక మాస వేడుకల నిర్వహణ

భక్తి పారవశ్యాన్ని చాటుకున్న భక్తులు శివ నామస్మరణతో మారుమోగిన శివాలయాలు

నవంబర్ 20 వరకు కొనసాగనున్న కార్తీకమాస వేడుకలు

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

మాసాలలో కార్తీక మాసం అత్యంత ప్రాధాన్యతను, విశిష్టతను సంతరించుకుంది. ఎంతో ప్రీతికరమైన, పవిత్రమైన మాసంగా భావిస్తారు. నిష్ట, నియమాలను పాటిస్తారు. కార్తీక మాసంలో ప్రతి సోమవారము మరింత నిష్టగా ఉంటారు. ఆలయాలలో పరమేశ్వరుడి అభిషేకాలలో పాల్గొని భగవంతుడు కృపకు పాత్రులవుతారు. ఉపవాస దీక్షలను సైతం ఆచరిస్తారు. కార్తీక మాసంలో వచ్చే నాలుగు సోమవారాలను అత్యంత పవిత్రంగా భావించి పూజా కార్యక్రమాలను నిర్వహిస్తారు. బుధవారం కార్తీక మాసం ప్రారంభం కావడంతో

2 లో..

## పల్లెల్లో పంజా విసురుతున్న.. అంటు వ్యాధులు

లబోదిబోమంటున్న జీవాల కాపర్లు

దోమల ద్వారా బ్లూ టంగ్ వ్యాధి ఉధృతంగా వ్యాప్తి

సకాలంలో వ్యాధి తీవ్రతను గుర్తించకపోతే తీవ్ర అనర్థం

జీవాల కాపరులను నిలువునా దోచుకుంటున్న మెడికల్ షాప్ ల ఏజెన్సీ నిర్వాహకులు

ఏళ్ల తరబడి నుంచి నిలిచిపోయిన నట్టల నివారణ మందులు

నిధుల లేమితో కొట్టుమిట్టాడుతున్న పశు వైద్య శాఖ

పోషకులపైనే ఆర్థిక భారం

మూతి వాపు జబ్బులకు నివారణకు మందుల కొరత

మృత్యువాత పడుతున్న జీవాలు

భువనగిరి అక్టోబర్ 22 ప్రభాతవార్త :

పల్లెల్లో అంటు వ్యాధులు పంజా విసురుతున్నాయి. ఇటీవల దోమల ద్వారా వ్యాపిస్తున్న బ్లూ టంగ్ వ్యాధి గొర్రెల, మేకల ప్రాణాలను బలితీస్తూ గ్రామీణ ప్రాంతాలను ఆందోళనలో ముంచుతోంది. సకాలంలో గుర్తించకపోతే ఈ వ్యాధి మరింత విస్తరించి తీవ్ర అనర్థాలు కలిగించే అవకాశం ఉందని పశు వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

గత కొన్ని వారాలుగా యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని వివిధ ప్రాంతాల్లో మూతి వాపు జబ్బులతో మూగ జీవాలు మృత్యువాత పడుతున్న ఘటనలు పెరుగుతున్నాయి.



2 లో..



15వ పేజీలో..

## ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి : కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ. ప్రభాతవార్త .అక్టోబర్ 22

అకాల వర్షాలను దృష్టిలో ఉంచుకొని ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం సరైన తేమ, నాణ్యత ప్రమాణాలు కలిగి ఉన్నట్లయితే తక్షణమే కొనుగోలు చేసి మిల్లులకు తరలించాలన్నారు. బుధవారం ఆమె దాన్యం సేకరణ పై పౌర సరఫరాలు, సంబంధిత శాఖల అధికారులతో తన ఛాంబర్ లో సమీక్షించారు. ఎక్కువ రోజులు కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం ఉండడం వల్ల వర్షానికి తడిసిపోయే ప్రమాదం ఉందని, అందువల్ల వచ్చిన ధాన్యాన్ని నాణ్యత



15వ పేజీలో..

## ఎంపీడీవోలు సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలి : కలెక్టర్ హనుమంతరావు

జిల్లా ట్రైనీ ఎంపీడీవోల శిక్షణ సమావేశంలో కలెక్టర్ ప్రసంగం

భువనగిరి, అక్టోబర్ 22 ప్రభాతవార్త

# శివకేశవులకు ప్రీతికరం కార్తీక మాసం

(మొదటి పేజీ తరువాయి..)

ఆలయాలు శివనామస్మరణతో మారు మోగాయి. వేకువ జామున తలంటు స్నానాలను ఆచరించి ఆలయాలను సందర్శించి అభిషేకాలలో పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు చేపట్టారు. కార్తీక మాసము తెలుగు సంవత్సరంలో 8వ నెల. పౌర్ణమి రోజున కృత్తిక నక్షత్రము కావడంతో కార్తీకమాసముగా పేర్కొంటారు. చంద్రుడు కృత్తిక నక్షత్రంతో కలిసిన రోజు. హిందువులకు కార్తీక మాసం శివుడు, విష్ణువు ఇద్దరికీ పవిత్రమైనది. కార్తీక మాసానికి సమానమైన మాసమేమీ లేదు. సత్య యుగంతో సమానమైన యుగము లేదు. వేదములతో సమానమైన శాస్త్రం ఏది లేదు. గంగా నది వంటి ఇతర నది ఏదీ లేదు. ఈ అంశాలన్నీ స్కంద పురాణంలో పేర్కొన్నారు. కార్తీక మాసంలో వ్రతాలు నిర్వహిస్తారు. అయ్యప్ప దీక్షలు కూడా ఈ మాసం లో ప్రారంభమై మకర సంక్రాంతి వరకు కొనసాగుతుంది. చంద్రుడు పూర్ణుడై ఏ నక్షత్రంలో ఉంటాడో ఆ నక్షత్రం పేరు ఆ మాసానికి వస్తుంది. కృత్తిక నక్షత్రంలో చంద్రుడు పూర్ణుడై సంచరించడంతో ఈ మాసానికి కార్తీక మాసం అని పేరు వచ్చింది. శివ కేశవులకు ప్రీతికరమైన మాసం. బుధవారము ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా శివాలయాలు, వైష్ణవాలయాలు శివనామస్మరణతో మారుమోగాయి. రుద్రాభిషేకాలు, లక్ష బిల్వార్చనలు, రుద్ర పూజలు నిర్వహించారు. పరమేశ్వరుడు అభిషేక ప్రియుడు కావడంతో పెద్ద ఎత్తున ఆలయాలలో అభిషేకాలు నిర్వహించగా భక్తులు కన్నుల విందుగా తిలకించారు. ఈ అభిషేకాలు అన్ని దోషాలను పోగొట్టి సకల శుభాలను కలగజేస్తుంది. శివార్చన చేస్తే గ్రహ దోషాలు ఈతి బాధలు తొలగిపోతాయి. నది స్నానం అత్యంత పల ప్రదం. ఆలయాలలో ఆకాశ దీప కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్తీక మాసం మొదలైన రోజే ఆకాశ దీపోత్సవము ప్రారంభించి కార్తీక్ మాసం ముగింపు రోజు వరకు కొనసాగిస్తారు. హరి హరాదుల అనుగ్రహాన్ని పొందేందుకు కార్తీక పురాణాన్ని రోజుకు ఒక అధ్యాయం పారాయణం చేస్తారు. సూర్యోదయానికి ముందే నది స్నానాలను ఆచరిస్తారు. ఈశ్వరుడు, దామోదరుడు ఒకేచోట కొలువై ఉండే పవిత్ర కాలం కావడంతో దశమి, ఏకాదశి, ద్వాదశి తిథులలో శ్రీమహావిష్ణువు తులసి దళాలతో ఆరాధిస్తారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో కార్తీకమాస వేడుకలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. నవంబర్ 20 వరకు యాదగిరి లక్ష్మీనరసింహస్వామి క్షేత్రం కొండపైన శివాలయంతో పాటు జిల్లాలోని ఆయా ప్రాంతాల్లో శివాలయాల్లో కార్తీక మాస వేడుకలు ప్రారంభమయ్యాయి. సూర్యాపేట జిల్లా మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో కూడా కార్తీక మాస వేడుకలు ప్రారంభమయ్యాయి. ఈ ఆలయం ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకోవడంతో భక్తుల తాకిడి ఎక్కువగానే ఉంటుంది. కార్తీక మాసం వచ్చిందంటే భక్తులు ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు పాల్గొని భగవంతుని కృపకు పాత్రులు అవుతారు. నల్లగొండ జిల్లాలోని పలు శివాలయాలు కార్తీక మాస వేడుకలతో, శివనామస్మరణతో మారుమోగాయి. సూర్యాపేట సమీపంలో పిల్లలమర్రి ఆలయంలో కూడా కార్తీక మాస శోభ నెలకొంది. ప్రత్యేక అభిషేకాలు నిర్వహించగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఇది ఇలా ఉండగా మహిళలు ఈ మాసంలో వ్రతాలు, నోములు ఆచరిస్తారు. తులసి ఆరేడు ఉసిరికాయలతో శివాలయాల్లో విష్ణు ఆలయాల్లో దీపాలు వెలిగించిన వారికి శుభాలు కలుగుతాయని విశ్వాసం. ఉసిరి చెట్టుకు పూజలు చేస్తారు. విష్ణువుకు పూజ చేసినంత ఫలితం లభిస్తుందని భక్తుల నమ్మకం. కార్తీక మాసంలో వనభోజనాలకు వెళ్తారు. రావి ఉసిరి మామిడి తదితర చెట్ల కింద సామూహిక వనభోజనాలు నిర్వహిస్తారు. నెల రోజులపాటు ఈ మాసంలో దీపాలు పెట్టడం సాంప్రదాయం. పలు కారణాలతో నెల రోజులు దీపము వెలిగించని వారు కనీసం శుద్ధ ద్వాదశి చతుర్దశి పౌర్ణమి రోజుల్లో దీపం వెలిగిస్తే వైకుంఠ ప్రాప్తి కలుగుతుందని నమ్మకం. శివాలయాల్లో ఆకాశ దీపోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. ధ్వజస్తంభాలకు ఆకాశదీపం కట్టారు. గిన్నెలు వంటి పాత్రలు ఏర్పాటు చేసి వాటిలో దీపాలు వెలిగించి ధ్వజస్తంభం పైకి చేర్చారు. నువ్వుల నూనెతో ఆకాశ దీపారాధన చేస్తే రూప, సౌందర్య సౌభాగ్య సంపదలు వృద్ధి చెందుతాయని నమ్ముతారు. కార్తీక మాసం పరమ పవిత్రం కావడంతో ఎంతో నిష్టతో ఉంటారు. సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, శుభాలు కలగాలని శివకేశవులను ప్రార్థిస్తారు. కార్తీక మాసంలో పాటించాల్సిన నియమాలను తూచా తప్పకుండా అనుసరిస్తారు. శివ కేశవుల అనుగ్రహాన్ని పొందుతారు.

# పల్లెల్లో పంజా విసురుతున్న అంటు వ్యాధులు

(మొదటి పేజీ తరువాయి..)

ప్రధానంగా గుండాల, మోత్కూరు ,ఆత్మకూరు, మోటకొండూరు ,వలిగొండ తదితర మండలాల్లో మూతి వాపు జబ్బులతో గొర్రెలు ,మేకలు చనిపోడుతుండడంతో జీవాల కాపర్లు బోరున విలపిస్తున్నారు .జీవాల కాపరులు లబోదిబోమంటూ, జీవనోపాధి నిమిత్తం కంటికి రెప్పలా కాపాడుకుంటూ వచ్చిన గొర్రెల ,మేకల ప్రాణాలు కాపాడేందుకు ఇళ్లపనులు మానేసి రాత్రింబవళ్లు తిప్పలు పడుతున్నారు. పశుసంవర్ధక శాఖ వనరుల కొరతతో సతమతమవుతుండటంతో జీవాల కాపర్లపై ఆర్థిక భారం మరింత పెరిగింది.

మందుల కొరత కారణంగా ప్రైవేట్ మెడికల్ షాప్‌లు, ఏజెన్సీ నిర్వాహకులు ఈ పరిస్థితిని సద్వినియోగం చేసుకుంటున్నారు. జీవాల కాపరుల అమాయక తత్వాన్ని ఆసరాగా చేసుకుని యాదాద్రి భువనగిరి జిల్లాలోని కొంతమంది మెడికల్ ఏజెన్సీ నిర్వాహకులు తమ ఏజెంట్లను ఆయా ప్రాంతాల్లో నియమించుకొని అందిన కాడికి దోచుకుంటున్నరన్న ఆరోపణలు సైతం లేకపోలేదు . ఇదిలా ఉంటే జీవాల ఎదుగుదలకు అత్యంత కీలకమైన నట్టల నివారణ మందులుఏళ్ల తరబడి నుంచి సరఫరా నిలిచిపోయింది. అలాగే మూతి వాపు, పాదగాయాలు, చర్మ వ్యాధులకు అవసరమైన మందులు కూడా అందుబాటులో లేవు. నిధుల కొరతతో ఫీల్డ్ సిబ్బంది గ్రామాలకు వెళ్లి సేవలు అందించడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.మాకు ఉన్న సిబ్బందితో రోజూ మూగజీవాల ఆరోగ్యాన్ని కాపాడేందుకు శ్రమిస్తున్నాం,కానీ అవసరమైన మందులు, వనరులు లేనప్పుడు పరిస్థితి మా చేతిలో ఉండదని పేరు వెల్లడించడానికి నిరాకరించిన ఒక పశు వైద్యుడు ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామీణ ప్రాంతాల్లో తక్షణమే వ్యాధి నివారణ చర్యలు చేపట్టాలని, మందుల సరఫరా పెంచాలని, పశువైద్యశాఖకు తగిన నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తున్నారు.

### లబోదిబోమంటున్న గొర్రెల కాపర్లు..

మందుల కొరతతో జీవాల కాపర్లు ఆర్థికంగా కుంగిపోతున్నారు. పశువులకు సంరక్షణ ఇవ్వడానికి సరైన టీకాలు, మందులు అందుబాటులో లేక రైతులు స్వంతంగా వ్యయభారం మోయాల్సి వస్తోంది. ఏళ్ల తరబడి నుంచి కుటుంబ భారాన్ని పోషించుకోవడానికి జీవాల వృత్తినే గొర్రెల కాపరులు ఎంచుకొని జీవన పోరాటాన్ని కొనసాగిస్తున్నారు. కంటికి రెప్పలా కాపాడుకుంటూ మండే ఎండల్లో గుక్కెడు గుక్కడు నీళ్ల తాగుతూ కాపాడుకుంటూ వచ్చిన జీవాలు కళ్ల ఎదుటనే మూతి వాపు జబ్బుతో మృత్యువాత పడుతుండడంతో గొర్రెల కాపరులు తీవ్ర గందరగోళానికి గురవుతున్నారు.

### మెడికల్ ఏజెన్సీల దోపిడీ ..

మూగజీవాల పోషకుల అమాయక తత్వాన్ని సద్వినియోగం చేసుకుంటూ కొంతమంది మెడికల్ షాప్ ఏజెన్సీలు, ప్రైవేట్ మందుల సరఫరాదారులు దోపిడీ ధోరణికి తెరలేపుతున్నారు. ప్రభుత్వ ఉచిత మందులు లభించకపోవడంతో రైతులు ఖరీదైన మందులు కొనాల్సి వస్తోంది.పశు వైద్యశాఖ వద్ద నిధుల కొరత తీవ్రంగా ఉందని, ఏళ్ల తరబడి నట్టల నివారణ మందులు నిలిచిపోయాయని, అధికార వర్గాలు అంగీకరిస్తున్నాయి.

### మందుల కొరతతో ఇబ్బందులు...

జీవాల మూతి వాపు, జ్వర సంబంధిత వ్యాధులు విస్తరిస్తున్న నేపథ్యంలో, వాటికి అవసరమైన యాంటీ బయోటిక్స్, వ్యాధి నివారణ టీకాలు సరిపడా లేవు.పశు వైద్యశాఖ సిబ్బంది తక్కువ సిబ్బందితోనే విస్తృత సేవలు అందించడానికి పడరాని పాట్లు పడుతున్నారు. పోషకులపైనే ఆర్థిక భారం..ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోకపోతే జీవాల కాపర్లపై ఆర్థిక భారం మరింత పెరగనుంది. టీకా కార్యక్రమాలు, మందుల సరఫరా, నట్టల నివారణ కార్యక్రమాలను వెంటనే పునరుద్ధరించాలంటూ రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

### వ్యాధులపై అవగాహన ...

పశుసంవర్ధక వ్యవస్థకు పునాది అయిన రైతు కుటుంబాలను కాపాడాలంటే, పశువైద్య శాఖకు తగిన నిధులు, సిబ్బంది, మందులు అందించడం అత్యవసరమని నిపుణుల అభిప్రాయం.మూగ జీవాల వివరాలు ఇలా..యాదాద్రి భువనగిరి జిల్లాలో 4,47,331గొర్రెలు, 83,783 మేకలు, సూర్యాపేట జిల్లాలో 7,79,920 గొర్రెలు, 1.40 లక్షమేకలు, నల్లగొండ జిల్లాలో 12.50 లక్షజీవాలు ఉన్నట్లు అధికారులు గణాంకాలువెల్లడిస్తున్నాయి.సూర్యాపేట జిల్లాలో 95,148 ఆవులు,2,89,870 గేదెలు, దున్నలు, 19.90 లక్షకోళ్ల ఉన్నట్లు గణాంకాలు వెల్లడిస్తున్నప్పటికీ అందుకు సరిపోయే మందుల సరఫరాకు గత ఏడాది కాలంగా పశు వైద్య శాఖకు అరకోరాగా నిధులను విడుదల చేస్తుంది.

# నిరుద్యోగ సమస్య నిర్మూలనకు కట్టుబడ్డ ప్రభుత్వం

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

నిరుద్యోగ సమస్య నిర్మూలనకు కాంగ్రెస్ కట్టుబడి ఉంది. గ్రామీణ ప్రాంత నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలన్నదే ప్రభుత్వ సంకల్పం. నిరుద్యోగుల జీవితాల్లో వెలుగు నింపాలన్నదే ప్రభుత్వ ఉద్దేశం. నిరుద్యోగ సమస్య దేశానికి సవాల్గా మారింది. బడుగు బలహీన వర్గాల యువతి యువకులకు ప్రయోజనం కల్పించాలన్నదే తమ లక్ష ్యం. ఉపాధి అవకాశాలు కల్పించేందుకు నిబద్ధతతో ఉన్నాము. ఈ నేపథ్యంలోనే ఈ నెల 25న సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ లో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర నీటిపారుదల శాఖ, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో బుధవారము ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల అధిపతులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.దేశాన్ని కబలిస్తున్న సమస్య లలో నిరుద్యోగ సమస్య పెను ప్రమాదంగా పరిణమించిందని ఆందోళన వ్యక్తం చేశారు.తన సుదీర్ఘ రాజకీయ ప్రజా జీవితంలో ఇంతకు మించిన సమస్య మరోటి లేదని ఆయన పెర్కొన్నారు.ప్రత్యేక తెలంగాణా ఉద్యమం, రాష్ట్ర ఆవిర్భావం కుడా నిరుద్యోగ మూలాల నుండే ఉద్భవించిందని ఆయన తెలిపారు.నిరుద్యోగ సమస్యను నిర్మూలించేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుందని ఆయన తెలిపారు .తమ ప్రభుత్వం




అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు దేశ,విదేశీ సంస్థలు రాష్ట్రానికి తరలి వస్తున్నాయని తద్వారా నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు మెరుగు పడతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ నెల 25 న సూర్యాపేట జిల్లా హుజుర్నగర్ లో నిర్వహించ టీలపెట్టిన మేఘాజాబ్ మేళా లో అత్యదిక సంఖ్యలో నిరుద్యోగులు పాల్గొనేలా చేసేందుకు గాను బుధవారం సూర్యాపేట జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా లోని ప్రభుత్వ ప్రవైట్ విద్యాసంస్థల అధిపతులతో సమావేశామయ్యారు . ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తన సుదీర్ఘ రాజకీయ అనుభవంలో క్షేత్రస్థాయిలో గ్రామీణ యువతకు ఉపాధి అవకాశాలు మృగ్యమై తల్లి తండ్రులకు భారంగా పరిణమించిన పరిస్థితులను గమనించిన మీదటనే నిబద్ధతతో మేఘా జాబ్ మేళాకు అంకురార్పణ చుట్టామన్నారు.నిరుద్యోగ యువతీ,యువకులకు ఉపాధి కల్పించేందుకు గాను వ్యక్తిగతంగా అకుంఠిత దీక్షతో చేపట్టిన మేఘా జాబ్ మేళా ను ఒక యజ్ఞం లా నిర్వహించేందుకు రూపకల్పన చేశామన్నారు .ఇప్పటికే జాబ్ మేళాకు తరలి వచ్చి ఉద్యోగ నియమాకాలు చేపట్టేందుకు గాను 250 పరిశ్రమలు నమోదు చేసుకున్నాయన్నారు. అదే సమయంలో 12480 మంది నిరుద్యోగులు జాబ్ మేళాలో పాల్గొనెందుకు గాను 12,480 మంది నిరుద్యోగులు తమ తమ పేర్లు నమోదు చేసుకున్నారని ఆయన వివరించారు.అందుకు తగ్గట్టుగానే ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.ఉదయం పూట అల్పాహారం నుండి మొదలుకొని మద్యాహ్నాం భోజనం,సాయంత్రం మళ్ళీ అల్పాహారం అందించేందుకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చెశామన్నారు.విద్యాసంస్థల అధిపతులు ప్రభుత్వ సంకల్పాన్ని తన లక్ష్యాన్ని చేరుకునేలా అధిక సంఖ్యలో నిరుద్యోగ యువతీ యువకులకు జాబ్ మేళా పై అవగహాన కల్పించి నిరుద్యోగులకు ప్రయోజనం కలిగేలా చూడాలన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత తల్లిదండ్రులు తమ పిల్లల్ని కష్టపడి చదివిస్తున్నప్పటికీ ఉద్యోగ అవకాశాలు సరిగా లేకపోవడం తో తమ వంతు ప్రయత్నం గా ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని అధికారులంతా జాబ్ మేళా విషయాన్ని విస్తృతంగా ప్రచారం చేసి ఎక్కువ శాతం మంది నిరుద్యోగ యువత యువకులు హాజరయ్యేలా చూడాలన్నారు. గ్రామాల్లో పెద్ద ఎత్తున పోస్టర్లను ఆవిష్కరించాలని మంత్రి ఆదేశించారు.

జాబ్ మేళాకు హాజరయ్యే నిరుద్యోగ యువతీ యువకులకు సౌకర్యాలను కల్పించినట్లు తెలిపారు. జాబ్ మేళా సందర్భంగా ఎలాంటి సమస్యలు ఏర్పడకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని మంత్రి జిల్లా ఎస్పీ నరసింహను ఆదేశించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని ఇంజనీరింగ్, ఐటి, పాలిటెక్నిక్, డిగ్రీ కళాశాలల ప్రధాన ఆచార్యులు, యాజమాన్యాలు జాబ్ మేళాకు హాజరు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, అడిషనల్ కలెక్టర్ సీతారామారావు, ఎస్పీ నరసింహ, సింగరేణి ప్రతినిధులు శ్రీధర్, చందర్ డీట్ ప్రతినిధి వంశీ, ప్రజా ప్రతినిధులు సర్వోత్తమ్ రెడ్డి, చెవిటి వెంకన్న యాదవ్, కొప్పుల వేనారెడ్డి, పోతుల భాస్కర్, సిహెచ్ లక్ష్మీనారాయణ రెడ్డి, చకిలం రాజేశ్వరరావు, ఇండస్ట్రీస్ జనరల్ మేనేజర్ సీతారాం నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గురు నిందితుల అరెస్ట్

రూ.3 లక్షల 60 వేల విలువైన బంగారం స్వాధీనం.
నేరాలకు పాల్పడితే శిక్షలు తప్పవు.
జిల్లా ఎస్పీ నరసింహ.



**సూర్యాపేట, అక్టోబర్ 22, ప్రభాతవార్త:** జిల్లా పోలీస్ కార్యాలయం నందు నిర్వహించిన మీడియా సమావేశంలో కేసు వివరాలు అరెస్టు వివరాలను వెల్లడించిన జిల్లా ఎస్పీ నరసింహ . ఈ నెల 14వ తేదీ రాత్రి హుజూర్నగర్ పట్టణం లోని ప్రభుత్వ హాస్పిటల్ వెనుక ఇల్లు గల చెన్న అనసూర్యమ్మ భర్త నాగేశ్వరరావు ( లేట్)హుజూర్ నగర్ టౌన్ అనే ఒంటరి వృద్ధురాలు, అనుమానాస్పద స్థితిలో మృతిచెందినది అని వచ్చిన సమాచారం పై హుజూర్నగర్ పోలీసు సిబ్బంది వెళ్ళి సంఘటన స్థలాన్ని పరిశీలించి అనుమానాస్పద కేసుగా నమోదు చేయడం జరిగినది. కేసు నమోదు అధికారి హుజూర్నగర్ ఎస్ఐ శవ పంచనామా చేసే సమయంలో శరీరం పై రక్తపు గాయం గుర్తించారు అదే సమయంలో ఆమె పెద్ద కొడుకు చెన్న వేణు వారణాసి వంట పనికి వెళ్ళి వచ్చిన తర్వాత అతని వగ్మూలం నమోదు చేసి , సాంకేతిక సమాచారం సేకరించి హత్య, దొంగతనం కేసుగా నమోదు చేసి హుజూర్నగర్ పోలీస్ స్టేషన్ నందు నేరం చట్టం ప్రకారం హత్య, దొంగతనం కేసు నమోదు చేసి ఇన్వెస్టిగేషన్ అధికారి హుజూర్నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చరమందరాజు ఆధ్వర్యంలో పోలీసు బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు చేయడం జరిగినది. సంఘట జరిగిన స్థలంలో అన్నీ మార్గాలను సాకేతికంగా కోనంగా దర్యాప్తు చేయగా ఇద్దరు వ్యక్తు అనుమానాస్పదంగా కనిపించడం జరిగినది, ఈ ఇద్దరు హుజూర్నగర్ పట్టణంలో నివాసం ఉన్న లింగం సతీష్ గా గుర్తించడం జరిగినది. ఇతను మృతురాలుకు పరిచయం ఉన్న వ్యక్తి సతీష్ మృతిరాలు వద్ద 50 వేల రూపాయలు అప్పుగా తీసుకుని మిత్తి చెలిస్తున్నాడు అని గుర్తించము, ఈ క్రమం లో ఆమె వద్దకు అప్పుడప్పుడు సతీష్ వెళ్ళి వస్తున్నాడు. వృద్దురాలు ఒంటరిగా ఉన్నది గమనించి లింగం సతీష్ ,అతని మేనల్లుడు మైనర్ బాలుడు వారి పథకం ప్రకారం, తేదీ,15.10.2025 రోజు రాత్రి లింగం సతీష్ మరియు అతని మేనల్లుడు అయిన మైనర్ బాలుడు కలిసి అనసూర్యమ్మ ఇంటికి వెళ్ళి మద్యం ఇచ్చి త్రాగిన మత్తులో ఉన్న ఆమెను రాత్రి అందజా 01.00 గంటల సమయములో లింగం సతీష్ ఆమె నోరు, ముక్కు చేతులతో మూయగా, సాగర్ ఆమె రెండు కాళ్ళను గట్టిగా పట్టుకుని, ఆమె ఊపిరాడక చనిపోయిన తరువాత ఇద్దరు లింగం సతీష్ అతని మేనల్లుడు మైనర్ బాలుడు ఆమె చెవులకు గల బంగారు దిద్దులు, మాటీలు, ఆమె బొద్దు సంచీలోగల బంగారు ఉంగరం,నాను తాడు( బనరు గొలుసు) లను దొంగిలించి, గతములో సతీష్ ఆమె వద్ద అప్పుగా తీసుకున్న రూ.50,000/ ప్రామిసరీ నోట్ ను కూడా బీరువాలోనుండి దొంగిలించి తీసుకుని వెళ్ళి లింగం మోనిక కు చూపించి ఆమె సలహా ప్రకారముగా సతీష్ బంగారాన్ని విజయవాడ తీసుకుని వెళ్ళి, వస్తువులను కరిగించి తీసుకుని వచ్చి తమ వద్ద ఉంచుకున్నారు. దర్యాప్తు లో భాగంగా నమ్మదగిన సమాచారంపై హుజూర్నగర్ పట్టణంలో ,లింగం సతీష్, లింగం మోనిక, మైనర్ అనే ముగ్గురు నిందితులను మంగళవారం సాయంత్రం దర్యాప్తు అధికారి పోలీస్ బృందం అదుపులోకి తీసుకోవడం జరిగినది. విచారించగా నిందితులు నేరాన్ని ఒప్పుకున్నారు. కేసులో లింగం సతీష్, లింగం మోనిక ఇద్దరు నిందితులు మైనర్ ను అరెస్ట్ చేసి వారినుండి ఒక చిన్నబంగారు ముద్ద మరియు చిన్న బంగారు కడ్డి విలువ సుమారు రు. 3,60,000/ గల వాటిని స్వాధీనం చేసుకుని రిమాండ్ కు పంపడం జరిగినది. త్వరితగతిన కేసును దర్యాప్తు చేసి నిందితులకు శిక్షలు పడేలా కృషి చేస్తామని ఎస్పీ తెలిపారు, నేరాలకు పాల్పడితే ఏనాటికైనా శిక్షలు తప్పవు అని ఎవరు కూడా నేరాలకు పాల్పడవద్దని సూచించారు.ఒక చిన్న బంగారు ముద్ద( బిళ్ళ), 2. చిన్నబంగారు కడ్డీ విలువ సుమారు రు.3,60,000/, 2 సెల్ ఫోన్స్. ఈ కేసులో నిందితులను పట్టుబడి చేయడంలో బాగా పనిచేసిన దర్యాప్తు అధికారి హుజూర్ నగర్ సిఐ జి. చరమంద రాజు, కానిస్టేబుల్ డి. నాగరాజు, కానిస్టేబుల్ జి. శంభయ్య సీసీటీవీ,ఫుటేజ్ ద్వారా ఎంతో చాకచక్యంగా పట్టుబడి చేసినందుకు వీరికి రివార్డు అందించి ఎస్పి గారు అభినందించారు.

# నేరాలు-దారుణాలు

## విద్యుత్ షాక్ కు గురై ఆవు మృతి

రామన్నపేట అక్టోబర్ 22 ప్రభాతవార్త



కరెంట్ షాక్ తో ఆవు మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో బుధవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే బీసీ కాలనీలో నివాసం ఉండే రైతు మోటే రాజు కు కాలనీ కి సమీపంలోనే సొంత వ్యవసాయ భూమి ఉంది. వ్యవసాయం, పశుపోషణ చేస్తూ రాజు జీవనం సాగిస్తున్నాడు. బుధవారం ఉదయం మేతకు వదలగా సమీపంలో ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ వద్ద మేత మేస్తుండగా ఎర్త్ వైర్ తగిలి కరెంటు షాక్ కు గురైకావడంతో ఆవు అక్కడికక్కడే మృతి చెందింది. 60వేల రూపాయల విలువైన ఎదకు వచ్చిన ఆవు మృతి చెందడంతో రైతు రాజు కన్నీటి పర్యంతం మయ్యాడు.

## రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలి
వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రేఖ బాబురావ్



**భువనగిరి రూరల్ అక్టోబర్ 22 ప్రభాతవార్త :** రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని భువనగిరి మార్కెట్ చైర్మన్ రేఖ బాబురావు కోరారు.బుధవారం మండల పరిధిలోని నందనం, నమాజ్ పల్లి, బొల్లేపల్లి, సూరేపల్లి, అనాజిపురం, రెడ్డి నాయక్ తండా, పచ్చర్ల గోదు తండాలలో ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడుతూరైతు బాంధవ్యుడు,బడుగు బలహీన వర్గాల నేస్తం స్థానిక శాసనసభ్యులు అనిల్ కుమారెడ్డి రైతులకు సకాలంలో అకౌంట్లో నగదు జమ చేయడంలో నియోజకవర్గాన్ని ముందు వరసలో ఉంచాడని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. వర్షాల కారణంగా తడవ కుండా రైతులు టార్పాలిన్ కవర్లను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్!! కమిటీ డైరెక్టర్లు శ్రీనివాస్, చిన్నం శ్రీనివాస్,తాదరి నరసింహ, పిట్టల రజిత, రంగ కృష్ణ,తో పాటు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి , బ్లాక్ ప్రెసిడెంట్ చిక్కుల వెంకటేశం, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పకీరు కొండల్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ మోడెపు(శ్రీనివాస్ గౌడ్ ,నమాత్ పల్లి మాజీ సర్పంచ్ ఎల్లంల జంగయ్య , కాంగ్రెస్ పార్టీ నాయకులు రావి సురేష్ రెడ్డి , చుక్క స్వామి తదితరులు పాల్గొన్నారు.

## పూర్తి వివరాలు లేకుండా నివాసం ఉంటే కఠిన చర్యలు తప్పవు

పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్

**భువనగిరి రూరల్ అక్టోబర్ 22 ప్రభాతవార్త :** భువనగిరి పట్టణంలోని వివిధ ప్రాంతాలలో నివసిస్తున్న వలస కూలీల వ్యక్తిగత వివరాల నమోదు నిమిత్తం బుధవారం పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్ ఆధ్వర్యంలో పోలీసులు బృందాలుగా ఏర్పడి వారి నివాస ప్రాంతాలలో తనిఖీలు నిర్వహించి వివరాలు సేకరించారు. ఎటువంటి గుర్తింపు లేకుండా పట్టణంలో నివాసం ఉంటున్న వ్యక్తుల పైన చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్ హెచ్చరించారు. గుర్తుతెలియని వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని,ఇంటి కిరాయిలకు వచ్చే వ్యక్తుల యొక్క పూర్తి వివరాలను ఇంటి యజమానులు సేకరించి అట్టి వివరాలను స్థానిక పోలీస్ స్టేషన్లో తెలియజేయాలని కోరారు.



# అన్నం పట్ల గ్రామాన్ని సందర్శించిన ట్రైనీ ఎంపిడిఓలు

గ్రామ, మండల పరిపాలనపై అవగాహన కల్పించిన అధికారులు.
గ్రామంలోని నర్సరీ, వైకుంఠధ ఋమం,
పల్లె ప్రకృతి వనాల పరిశీలన.



**బీబీనగర్, అక్టోబర్ 22 ప్రభాతవార్త :** గ్రూప్ వన్ ఫలితాల్లో ఎంపికై నూతనంగా ఎంపిడిఓలుగా నియామకమై శిక్షణలో భాగంగా టిజీఐఆర్డి ఆధ్వర్యంలో మండలంలోని అన్నంపట్ల గ్రామంలో బుధవారం సంద ర్శించారు. శిక్షణలో భాగంగా ట్రైనీ ఎంపిడిఓలకు గ్రామ పంచాయతి నిర్వహించే అన్ని రకాల రికార్డులు గ్రామ పరిపాలన అంశాలు, సెర్ప్!! విభాగంలో డ్వాక్రా సంఘాలు, లోన్లు, ఎస్హెచ్జి గ్రూప్లు, రికార్డుల నమోదు, ఈజిస్ విభాగంలో నర్సరీ, వైకుంఠధామం, పల్లె ప్రకృతి వనం, సోక్ పిట్స్, ఓహెచ్ఎస్ఆర్ టాంక్స్, వివిధ గవర్నమెంట్ వెబ్సైట్ల గురించి అధికారులు





వివరించి అవగాహన కల్పించారు. అనంతరం గ్రామంలో తిరుగుతూ సోక్ పిట్స్,డంపింగ్యార్డు, నర్సరీతో పాటు పలు అభివృద్ధి పనులనె చూపించి గ్రామస్థాయిలో అభివృద్ధి విధుల నిర్వహణ ఎలా ఉంటుందో వివరించారు. రికర్డుల నమోధు, అభివృద్ధిపై అధికారులు ఏ అంశాలపై దృష్టి సారించాలనే వివరాలను తెలియజేసారు.అధేవిధంగా మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ విధులు, బాధ్యతలు మండల పరిపాలనపై అవగాహన సమావేశం నిర్వహించారు.ఆయా కార్యక్రమములో డిఆర్డిఏ పిడి నాగిరెడ్డి, ఏపిడి సురేష్, ఎంపిడిఓ శ్రీనివాస రెడ్డి, టిజిఐఆర్డి ఫాకల్టీ కే. అనిల్ కుమార్ గారు, భూదాన్ పోచంపల్లి ఎంపిఓ మజీద్, బీబీనగర్ ఎంపిఓ వినూత్న, ఏపిఓ మీన, ఏఈఈ పిఆర్ రాకేష్ కుమార్, పంచాయతి కార్యదర్శులు పంజాల బాలలక్ష్మి, షేక్ జుబేర్, ఇతర అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కలెక్టర్ ముందుకు

**భువనగిరి, అక్టోబర్ 22 ప్రభాతవార్త:**

జిల్లాలోని ప్రభుత్వ ఉద్యోగుల వ్యక్తిగత ,ఉద్యోగ సంబంధిత సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు జిల్లా కలెక్టర్ ప్రత్యేక చర్యలు ప్రారంభించారు.జిల్లా కలెక్టరేట్ కార్యా లయంలో ప్రతి గురువారం జరిగే ప్రజావాణి కార్యక్రమంలో, అటెండర్ స్థాయి నుండి జిల్లా స్థాయి అధికారుల వరకు, అందరు ప్రభుత్వ ఉద్యోగులు తమ సమస్యలను నేరుగా కలెక్టర్ కు తెలియజేసే అవకాశం కల్పించబడిందని కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.ఇంక్రిమెంట్లు, ప్రమోషన్లు, పెండింగ్ ఫైళ్లు, వ్యక్తిగత లేదా భూ సమస్యలు వంటి అంశాలపై ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారు కలెక్టర్ ను ముఖాముఖిగా కలుసుకోవచ్చని



స్పష్టం చేశారు. అయితే, ఈ కార్య క్రమంలో డిప్యుటేషన్లు, ట్రాన్స్ ఫర్లకు సంబంధించిన అంశాలు ప్రస్తావించ రాదని ఆయన సూచించారు. ఉద్యోగులు తమ పై అధికారుల అనుమతితో ప్రజావాణి కార్యక్రమానికి హాజరు కావచ్చని తెలిపారు. కలెక్టర్ ఉద్యోగుల సమస్య లను సానుకూలంగా పరిశీలించి పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

## ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**అనంతగిరి అక్టోబర్ 22 ప్రభాతవార్త:**

మండల పరిధిలోని పలుగ్రామాల్లో ఐకేపీ ద్వారా ఎర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను తహసీల్దార్ తహసిల్దార్ హిమబిందు, ఎంపీడీఓ హారిసింగ్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ముసుకు శ్రీనివాసరెడ్డి తో కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు దళారుల చేతిలో మోసపోకుండా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఐకేపీ, సొసైటీ ల ద్వారా సెంటర్లను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ధాన్యంలో తేమశాతం 17 కి మించకుండా ఉండాలని, బాగా ఎండబెట్టి తాలు మట్టి లేకుండా ఉండే విధంగా చూడాలని, తూకం వేసి ఆన్లైన్ లో అప్లోడ్ కాగానే 24 గంటల్లో రైతు ఖాతాల్లో డబ్బులు జమచేస్తారని తెలిపారు. ఎ గ్రేడ్ మద్దతు ధర 2389 రూపాయలు, సాధారణ రకం 2369 రూపాయలు, సన్నరకం ధాన్యంకు అదనంగా బోనస్ 500 రూపాయలు ఇస్తారని తహసీల్దార్, ఎంపీడీఓలు తెలిపారు. అనంతరం ముసుకు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అన్నదాతల అభ్యున్నతికి పాటు పడుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో అందె సతీష్, ఏటిఎం



సౌజన్య, మాజీ ఎంపీపీ చుండూరు వెంకటేశ్వరరావు, నాయకులు బుర్ర పుల్లారెడ్డి, గునుకుల గోపాల్ రెడ్డి, భానోత్ బాబునాయక్, డా. ముత్తీ నేనీ కోటేశ్వరరావు, డేగ కొండయ్య, రాఘవ రెడ్డి, అనిల్ రెడ్డి, వేనుపల్లి చిన్న వెంకటయ్య, వివిధ గ్రామశాఖ అధ్యక్షులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**నడిగూడెం, అక్టోబర్ 22, ప్రభాతవార్త:**



రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధరతో పాటు కింటాకు రూ. 500 బోనస్ పొందాలని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఏపూరి తిరుపతమ్మ సుధీర్ రైతులను కోరారు. బుధవారం నడిగూడెం మండలంలోని నారాయణపురం గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డిల ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ ఆధ్వర్యంలో ముందస్తుగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రామకృష్ణారెడ్డి, ఎంపీడీవో మల్సూర్ నాయక్, జిల్లా మహిళాసమాఖ్య అధ్యక్షురాలు కంభంపాటి సరిత, ఎంపీఓ విజయకుమారి, ఏపిఎం దుర్గాప్రసాద్, సి సి శ్రీనివాసు, పంచాయతీ కార్యదర్శి పృధ్వి, ఐకెపి నిర్వాహకులు మంజుల, మాజీసర్పంచి వీరారెడ్డి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ వెంకటరెడ్డి, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## విశ్రాంత ఉద్యోగులకు బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలి

**కోదాడ టౌన్, అక్టోబర్ 22, ప్రభాతవార్త:**




విశ్రాంత ఉద్యోగులకు ప్రభుత్వం నిబంధనల ప్రకారం చెల్లించాల్సిన బెనిఫిట్స్‌ను అదే నెలలో చెల్లించాలని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రావెళ్ల సీతారామయ్య, రిటైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్స్ సాధన కమిటీ జిల్లా అధ్యక్షుడు పొనుగోటి కోటయ్యలు డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలో 2024 తర్వాత రిటైర్ అయి బెనిఫిట్స్ మంజూరు కాక ఆందోళనలతో మృతి చెందిన ఉద్యోగుల ఆత్మకు శాంతి చేకూరాలని కొవ్వొత్తులతో నివాళులర్పించి బాలురఉన్నత పాఠశాల నుండి రాజీవ్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం రిటైర్ అయిన ఉద్యోగులకు బెనిఫిట్స్ వెంటనే మంజూరు చేయక పోవడం మూలంగా కుమార్తెల వివాహాలకు, అనారోగ్య సమస్యల ఖర్చులకు కుటుంబ అప్పులకు డబ్బులు అందక రాష్ట్రవ్యాప్తంగా అనేకమంది మనోవేదనకు గురి అయి మృతి చెందుతున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే బడ్జెట్ మంజూరు చేసి రిటైర్ అయిన ఉద్యోగులందరి బెనిఫిట్స్ ను వారి ఖాతాల్లో జమ చేయాలన్నారు లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలను ఉధృతం చేస్తామన్నారు. రిటైర్డ్ ఉద్యోగులకు ఉచితంగా నగదురహిత వైద్య సేవలు అమలు చేయడంతో పాటు ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. బెనిఫిట్స్ అందక ఆందోళనచెంది ప్రాణాలమీదికి తెచ్చుకోవద్దని, తాము అండగా నిలబడతామన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగుల బకాయిల సాధనకమిటీ కోదాడడివిజన్ బాధ్యులు షేక్ బాలేమియా, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా కార్యదర్శి బొల్లు రాంబాబు, కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనెపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి రఘువర ప్రసాద్, భద్రారెడ్డి, హుస్సేన్, మణిరం, రమేష్‌బాబు, బిక్షం, భ్రమరాంబ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్పదేవాలయం లో అన్నప్రసాద వితరణ

**మునగాల ,అక్టోబర్ 22, ప్రభాతవార్త:**



మునగాల మండల కేంద్రంలోని శ్రీహరిహరసుత అయ్యప్ప దేవాలయం లో అన్న ప్రసాదవితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గురుస్వామి మాట్లాడుతూ గ్రామస్తుల సహకారంతో అన్న ప్రసాద వితరణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామానికి చెందిన తోట కోటేశ్వరరావు రామా, శ్రీనివాస్‌రెడ్డి భవాని, చిదేళ్ళ కు చెందిన ఉపేందర్‌రెడ్డి జ్యోతి. దాతలు సహకరించారన్నారు. ప్రసాద వితరణకు ఆలయ కమిటీ సభ్యులు మండలం లోని వివిధ గ్రామాల ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో మాలాధారణ సభ్యులు భక్తులు ఆలయ అభివృద్ధి కమిటీ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో నేలకొరిగిన పంట పొలాలు

**కోదాడ, అక్టోబర్ 22, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని పలు గ్రామాల్లో బుధవారం సాయంత్రం కురిసిన అకాల వర్షానికి వరిపంట పొలాలు నేలకొరిగాయి. రైతులు కష్టపడి పండించిన పంట తీరాకోత కి వచ్చే సమయానికి వర్షం కారణంగా నేలపై ఒరగడంతో ఆవేదన రైతులువ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం వ్యవసాయ అధికారుల చేత సర్వే చేయించి నష్టపరిహారాన్ని అందించాలని రైతులు కోరుతున్నారు.

## కార్తీక మాస ప్రత్యేక పూజలు

**నడిగూడెం, అక్టోబర్ 22, ప్రభాతవార్త:**

కార్తీక మాసం బుధవారం ప్రారంభమైంది. పవిత్రమైన మాసం కావడంతో వేకువజామున తలంటు స్ధానాలను ఆచరించి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గృహాల్లో కూడా తులసి కోట వద్ద ఒత్తులు వెలిగించుకుని దీపారాధన చేసి పూజలు నిర్వహించారు. నెలరోజుల పాటు పూజా కార్యక్రమాలను నిర్వహిస్తారు. కార్తీక మాసంలో సోమవారానికి అత్యధిక ప్రాధాన్యత ఉంటుంది. ఈమాసం అంతా పరమేశ్వరుడని పూజిస్తారు. నడిగూడెం శ్రీ కోదండ రామస్వామి, ఆంజనేయస్వామి, సిరిపురం, రత్నవరం, శ్రీరంగాపురం తదితర గ్రామాలలోని శ్రీ కోదండ రామస్వామి, ఆంజనేయ స్వామి దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి పండ్లు నైవేద్యంగా సమర్పించారు. ఆలయ అర్చకులు కార్తీక మాస ప్రాధాన్యతను తెలియజేశారు. తీర్థప్రసాదాలు వినియోగంతో కార్యక్రమాలను ముగిశాయి.

## కోదాడ వార్త



## జాబ్ మేళా పోస్టర్లు ఆవిష్కరణ

**నడిగూడెం, అక్టోబర్ 22, ప్రభాతవార్త:**



నిరుద్యోగులకు ఉపాధి కల్పనే ప్రధానధ్యేయంగా మెగా జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు తహసిల్దార్ రామకృష్ణారెడ్డి తెలిపారు. బుధవారం నడిగూడెం మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో ఈ నెల 25 హుజూర్‌నగర్ లో నిర్వహిస్తున్న మెగా జాబ్‌మేళా పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్రమంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి లు ప్రత్యేక చొరవతో 150 కంపెనీల సౌజన్యంతో జాబ్ మేళా నిర్వహిస్తున్నందున నిరుద్యోగులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మల్సూర్ నాయక్, ఎస్ఐ జి. అజయ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి ఎలక ఉమారాణి, రెవిన్యూ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పాఠశాలకు కుర్చీలు విరాళం అందజేత

**చిలుకూరు, అక్టోబర్ 22, ప్రభాతవార్త:**



చిలుకూరు మండలంలోని బేతవోలు గ్రామ ప్రతిభ పాఠశాలలో చదువుకున్న పూర్వవిద్యార్థి సిఆర్‌పిఎఫ్ ఉద్యోగి ముల్కపల్లి వీరబాబు చిన్న పిల్లలు విద్యార్థులు కూర్చోవడానికి రూ 5 వేల విలువగల కుర్చీలను ప్రతిభ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బోళ్ల సత్యనారాయణ రెడ్డికి బుధవారం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రతిభపాఠశాల యాజమాన్యం, అధ్యాపకులు వీరబాబుని అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రతిభపాఠశాల కరస్పాండెంట్ బెల్లంకొండ ఉపేంద్ర, కన్నయ్య, ఉపాధ్యాయు లు పాల్గొన్నారు.

## జాబ్ మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి

**మునగాల, అక్టోబర్ 22, ప్రభాతవార్త:**



జాబ్ మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 25న హుజూర్‌నగర్ నియోజక వర్గంలో నిర్వహించే జాబ్ మేళా ను యువత అవకాశాన్ని సద్వినియోగ పరచుకోవాలన్నారు. ఈ మేళాలో 150 కంపెనీలు పాల్గొని, సుమారు 5000 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించే అవకాశం ఉందన్నారు. మునగాల మండల నిరుద్యోగులు హాజరు కావాలన్నారు.

## జాబు మేళాను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి

**చిలుకూరు, అక్టోబర్ 22, ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర మంత్రి ఉత్తం కుమార్‌రెడ్డి సారధ్యంలో ఈనెల 25న హుజూర్‌నగర్ లో నిర్వహించే మెగా జాబుమేళాను చిలుకూరు మండల నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు సంక్రాంతి విజయశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ తెలంగాణ డిజిటల్ ఎంప్లాయ్మెంట్ ఎక్స్ఛేంజ్ సహకారం తో హైదరాబాద్ వెళ్లకుండానే హుజూర్‌నగర్ కోదాడ నియోజకవర్గ నిరుద్యోగ యువకులకు 150 ప్రైవేటు సంస్థల నుండి సుమారు 2 వేల నుండి 5 వేల ఉద్యోగ అవకాశం కల్పించడం గర్వించదగ్గ విషయం అన్నారు. ఉత్తం దంపతులు ముందుచూపుతో రెండు నియోజకవర్గాల్లో నిరుద్యోగులకు అవకాశాన్ని కల్పించేందుకు జాబు మేళ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నిరుద్యోగులు కావాల్సిన పత్రాలతో సకాలంలో చేరుకొని మెగా జాబు మేళాలో పాల్గొనాలని కోరారు.

# మూతపడిన సాగర్ రవాణాశాఖ సరిహద్దు తనిఖీకేంద్రం

నాగార్జునసాగర్, అక్టోబర్ 22, ప్రభాతవార్త:

నాగార్జునసాగర్ లోని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణాశాఖ కు చెందిన సరిహద్దు తనిఖీకేంద్రాన్ని ప్రభుత్వ ఆదేశాల మేరకు బుధవారం రాత్రి నుంచి మూసివేశారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత ఇక్కడ సరిహద్దు తనిఖీకేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కీలక నిర్ణయంతో వర్షాకాలం లో ట్రాఫిక్ సమస్యలు తగ్గుతాయని వాహనాల రాకపోకలు సులభతరం అవుతాయని అధికారులు తెలిపారు. గతంలో చెక్‌పోస్టుల వద్ద జరిగే తనిఖీలు, పన్నుల వసూళ్ల వల్ల ప్రయాణికులు, రవాణాదారులు ఇబ్బందులు పడేవారు. ఇప్పుడు ఈ సమస్యకు ముగింపు పలికి.. సరుకు రవాణా, వాణిజ్య కార్యకలాపాలు వేగవంతం కానున్నాయి. భవిష్యత్తులో ఈటెక్నాలజీ, సీసీటీవీ పర్యవేక్షణ ద్వారా వాహనాల తనిఖీలను మరింత పారదర్శకంగా మార్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. గతంలో రాష్ట్రంలో దాదాపు చాలావరకు తనిఖీ కేంద్రాలు మూసివేయగా బుధవారం రాత్రి నుంచి నాగార్జునసాగర్ తనిఖీ కేంద్రాన్ని మూసివేశారు. ఇకపై రాష్ట్రంలో రవాణా తనిఖీ కేంద్రాలు కనిపించవు. రోడ్డు మార్గం ద్వారా వెళ్లే వాహనాలకు



సరుకు రవాణా సమయాన్ని తగ్గించడమే కాకుండా రవాణా వ్యవస్థను మరింత సులభతరం చేయాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. జీఎస్టీ అమలు తర్వాత తనిఖీ కేంద్రాలతో అవసరం లేదని కేంద్రం ఇప్పటికే స్పష్టమైన సూచనలు ఇవ్వడంతో దీనికి అనుగుణంగా పలు రాష్ట్రాలు తమ చెక్‌పాయింట్లను ఎత్తివేయగా తాజాగా నాగార్జునసాగర్ కూడా ఈ జాబితాలో చేరింది. ఇకనుంచి రవాణా శాఖకు చెందిన అన్ని సేవలు ఆన్లైన్లో లభ్యం కాలు ఉన్నాయి.

---




## అభ్యసన సామర్థ్యాల పెంపునకు కృషి చేయాలి

పెద్దవూర, అక్టోబర్ 22, ప్రభాతవార్త:



విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల పెంపునకు కృషిచేయాలని ఎంఈఓ తరి రాము ప్రధానోపాధ్యాయులకు సూచించారు. బుధవారం మండల ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయుల సమావేశం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం, సమ్మేటివ్1 పరీక్షల నిర్వహణ, విద్యార్థుల ఎఫ్ఆర్ఎస్ నమోదు, ఉపాధ్యాయుల హాజరు నమోదు తదితర విషయాల గురించి వివరించారు. విద్యార్థులపట్ల ప్రత్యేకశ్రద్ధ వహించాలన్నారు.

---

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

నిడమనూరు, అక్టోబర్ 22, ప్రభాతవార్త:

ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని నిడమనూరు మండల తహసిల్దార్ జంగాల కృష్ణయ్య, ఎంపీడీవో భువనగిరి రమేష్ అన్నారు. బుధవారం మండలంలోని మారుపాక, ఊటుకూరు గ్రామాలు ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి వారు మాట్లాడారు. దళారులకు రైతులు ధాన్యాన్ని విక్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యము కొనుగోలు కేంద్రాలను రైతులు ధాన్యాన్ని విక్రయించి తగిన మద్దతుధర పొందాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు గిట్టుబాటు ధర లభిస్తుందని అన్నారు. అలాగే రైతులు తేమశాతం 17 ఉండే విధంగా చూసుకోవాలని నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతుధర పొందాలని కోరారు. అకాల వర్షాల కారణంగా పంట ధాన్యం తడవకుండా పట్టాలు కప్పుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం, మేరెడ్డి వెంకట్



రాహుల్ రెడ్డి, నందికొండ మట్టారెడ్డి, మేరెడ్డి వెంకట్ రెడ్డి, సురుగుశేఖర్, నర్సింగ్ కృష్ణయ్య, కొండా శ్రీనివాస్‌రెడ్డి, నర్సింగ్ విజయ్ కుమార్‌గౌడ్, ముంగి శివమారయ్య, నరేందర్ గౌడ్, కేశబోయిన జానయ్య గౌడ్, ఎంపీ ఓ నరహరి, శ్రీనివాస్, ఏఈఓ మహేష్, మల్లేశ్వరి, వెంకటేశ్వర్లు, విజయ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

---

## ఉద్యోగమేళాను సద్వినియోగం చేసుకోండి

**త్రిపురారం. అక్టోబర్ 22 ప్రభాతవార్త:** అర్హులైన నిరుద్యోగ యువతకు వివిధ



ప్రముఖ కంపెనీలలో వారి అర్హతలు సామర్థ్యాల్ని బట్టి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఈనెల 25న మంత్రి నలమాద ఉత్తంకుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ పట్టణంలో నిర్వహించే ఉద్యోగమేళాను సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై కైగూరి నరేష్ తెలిపారు. ఈమేరకు బుధవారం ఆయన ప్రకటన విడుదల చేస్తూ తెలంగాణ ప్రభుత్వం ఆశావాహ నిరుద్యోగ యువత కొరకు 150 పైబడినకంపెనీల ఆధ్వర్యంలో నిర్వహించే ఉద్యోగమేళాలో 2000 నుండి 5000 ఉద్యోగాల ఖాళీల భర్తీకి ప్రెసర్స్, అనుభవమున్న నిరుద్యోగయువత ఫైనాన్స్, మానవవనరులు, ఐటి, తయారీ, అడ్మిన్ డిజిటల్ మీడియా తదితర రంగాలలో ఒక్కో అభ్యర్థికి ఐదు వరకు వాకిన్ ఇంటర్వ్యూల ద్వారా ఆకర్షణీయమైన వేతనాలతో ఈనెల 25న ఉదయం 8 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు పెర్ల్‌ఇన్ఫినిటీ ఇంటర్నేషనల్ పాఠశాలయందు నిర్వహించే ఉద్యోగమేళకు నిర్దేశించిన క్యూఆర్ కోడ్‌ను స్కాన్‌చేయడంతో పాటు https://deet.telangana.gov.in ను సంప్రదించాలన్నారు.

---

## పరిమితికి మించి ప్రయాణిస్తే కఠిన చర్యలు

ఎస్ ఐ ఉప్పు సురేష్


నిడమనూరు, ప్రభాతవార్త, అక్టోబర్22:



ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకొని తరలించే ఆటో డ్రైవర్ల పై కఠిన చర్యలు ఉంటాయని ఎస్సై ఉప్పు సురేష్ హెచ్చరించారు. జిల్లా ఎస్పీ శరత్‌పవార్ ఆదేశాల మేరకు బుధవారం వాహనాలను తనికి నిర్వహించగా ఆటోలో పరిమితికి మించి ప్రయాణిస్తున్న, అతివేగంగా, అజాగ్రత్త గా నడుపుతున్న నాలుగు ఆటోలను సీజ్ చేస్తున్నట్లు ఎస్సై సురేష్ తెలిపారు. ఎవరుకూడా ప్రమాదాలకు గురి కావద్దని ఆటోడ్రైవర్లకు కౌన్సెలింగ్ ఇచ్చారు.

## శివాలయంలో కార్తీకమాస పూజలు ప్రారంభం

మునగాల, అక్టోబర్ 22, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని చెరువుగట్టు శివాలయంలో కార్తీకమాస పూజలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారణాసి బుచ్చి రామయ్య, కిషోర్‌శర్మ మాట్లాడుతూ నెలరోజుల పాటు ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హోమాలు, అర్చనలు, అభిషేకాలు, పూజా కార్యక్రమంలో చేపట్టనున్నట్లు చెప్పారు. ఈ పూజల లో అధిక సంఖ్యలో హాజరై స్వామివారి కృపకు పాత్రులు కావాలన్నారు. భక్తులు ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా అన్నిఏర్పాట్లు చేశామన్నారు. ఆలయాన్ని విద్యుత్ అలంకరణతో తీర్చిదిద్దినట్లు తెలిపారు. ఆలయ అభివృద్ధికి భక్తులు సహకరించాలన్నారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో విద్యార్థిని ప్రతిభ

నిడమనూరు, అక్టోబర్22, ప్రభాతవార్త:



మండలానికి చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎర్రబెల్లి విద్యార్థినికి(9వ తరగతి)69వ ఎస్ జి ఎఫ్ రాష్ట్రస్థాయి క్రీడలలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు ఆమెకు షీల్డ్, పథకం బహుకరించారు. 14 సంవత్సరాల బాలిక విభాగంలో పటాన్ చెరువులో సంగారెడ్డి జిల్లాలో పాల్గొన్నారు. ఎర్రబెల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వాసంతి ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశీయ స్థాయిలో పథకాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఒట్టే రాములు, వి వీణ, ఎం సత్య నారాయణ, ఆర్ శేఖర్, ఎండి అబ్బాస్, జె. మల్లారెడ్డి, ఎండి షరీఫ్ ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. గణేష్, యాదగిరి వి. మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## యువకులకు వాలీబాల్ కిట్ అందజేత

తుర్కపల్లి, అక్టోబర్ 22, ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలం బీల్యానాయక్ తండాకు చెందిన మైత్రి బంజారా యూత్ యువకులకు గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకుడు గుగులోతు తరుణ్‌నాయక్ వాలీబాల్ కిట్టును అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ ఎస్టీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాడోత్ సుధాకర్ నాయక్, మాజీ వార్డు సభ్యుడు గుగులోతు బుజ్జి వీరు నాయక్, కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు నవీన్ నాయక్, గ్రామ యువకులు, పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగంచేసుకోవాలి



**యాదగిరిగుట్ట, అక్టోబర్ 22, ప్రభాతవార్త:** రైతు శ్రమకు తగిన గౌరవం, సరైన ధరకు ధాన్యం కొనుగోలు, తక్షణ చెల్లింపులు తెలంగాణ ప్రభుత్వ విధానమని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. బుధవారం యాదగిరిగుట్ట మండలం జంగంపల్లి, దాతర్ పల్లి గ్రామాలలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. రైతు పండించిన ధాన్యం గింజ విలువైనదని ప్రతి ఒక్కరికి అన్నం పెడుతుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో రాష్ట్ర ప్రభుత్వం రైతుకు అండగా నిలుస్తోందన్నారు. ఈ సందర్భంగా రైతు సంక్షేమం కోసం తమ ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలను ఆయన ఉదహరించారు. ఈ కార్యక్రమాలలో మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, కాంగ్రెస్ నాయకులు గుండ్లపల్లి భరత్ గౌడ్, కాలే భాస్కర్, శివరాత్రి దానయ్య తో సహా రైతులు, నాయకులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో ఆకాశ దీపోత్సవం

**నడిగూడెం, అక్టోబర్ 22, ప్రభాతవార్త:** స్థానిక శ్రీ కోదండ రామస్వామి దేవస్థానంలో కార్తీకమాస వేడుకలు బుధవారం ప్రారంభం కావడంతో ఆకాశ దీపోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలోఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ధ్వజస్తంభానికి గిన్నెలను తాడుతో బిగించి దీపాలను వెలిగించగా భక్తులు నూనె వేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వరదాచార్యులు ప్రత్యేకపూజ నిర్వహించగా భక్తులు పాల్గొని భగవంతుడు కృపకు పాత్రులయ్యారు. భక్తులు ఈ సందర్భంగా దీపాలను వెలిగించేందుకు నూనెసమర్పించారు. నెల రోజులపాటు ఆకాశ దీపోత్సవాన్ని నిర్వహిస్తారు. తీర్థ ప్రసాదాల వినియోగంతో కార్యక్రమ ముగిసింది.

## కపాస్ కిసాన్ యాప్‌పై రైతులకు అవగాహన..



ఆలేరు, అక్టోబర్ 22, ప్రభాతవా

ప్రత్తి కొనుగోళ్ల కోసం కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) ప్రవేశపెట్టిన కపాస్ కిసాన్ మొబైల్ యాప్ వినియోగంపై రైతులకు అవగాహన కల్పించారు. బుధవారం ఆలేరు మండలం టంగుటూరు గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ఆవరణం లో మండల వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీనివాస్ గౌడ్ పాల్గొని రైతులకు యాప్ వినియోగ విధానాన్ని వివరించారు.రైతులు పత్తిని సీసీఐ కి కనీస మద్దతు ధర (ఎం ఎస్ పి) కింద అమ్మాలంటే తప్పనిసరిగా కపాస్ కిసాన్ యాప్ ద్వారా స్లాట్ బుకింగ్ చేయాల్సి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. యాప్‌లో తమ ఆధార్, భూ వివరాలు, పంట వివరాలు సరిచూసుకుని, అందులో చూపిన తేదీ, మిల్లుకు అనుగుణంగా పత్తి రవాణా చేయాలని సూచించారు.ఈ సందర్బంగా రైతులు అనుసరించాల్సిన మూడు ముఖ్యాంశాలు, గూగుల్ ప్లే స్టోర్ నుంచి కపాస్ కిసాన్ యాప్ డౌన్లోడ్ చేసుకోవాలి. మొబైల్ నంబర్, ఓటీపీ ద్వారా లాగిన్ అవ్వాలి, పత్తి విక్రయానికి సీసీఐ ఎంపిక చేసిన మిల్లులో ముందస్తుగా స్లాట్ బుకింగ్ చేసుకోవాలి, 202526, పంట సంవత్సరానికి ఎంఎస్పి ప్రయోజనాలు పొందాలనుకునే ప్రతిపత్తి రైతు తప్పనిసరిగా ఈ యాప్ ద్వారా నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ భార్గవి,వ్యాపాన సంఘము అధ్యక్షులు దుసరి రాఘవేంద్ర రావు, రైతులు జుకంటి శ్రీశైలం,బండి సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం అంటే ఇదేకదా.!

### గుంతలో పడ్డ కుక్క పిల్లల్ని కాపాడిన రెవెన్యూ అధికారి ప్రసాద్



అనంతగిరి అక్టోబర్ 22 ప్రభాత వార్త:

నేటి ఉరుకుల పరుగుల జీవితంలో సాటి మనుషులే కష్టాల్లో ఉన్నారంటే పట్టించుకోని ఈ రోజుల్లో ఆ అధికారి చేసిన పని చూస్తే మానవత్వం ఇంకా బతికే ఉంది అనిపిస్తోంది.తమ కళ్ల ముందు ప్రమాదంలో చిక్కుకున్న జీవుల ప్రాణాలు కాపాడారు ఆ అధికారి.ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా కుక్క కాటుకు ప్రాణాలు కోల్పోతున్నారని,గాయాలపాలవుతున్నారని తరచుగా వార్తలు వింటున్నాం..కానీ ఆ కుక్కల పట్లనే ఈ అధికారి తమ మానవత్వం చాటాడు.తనకు ఎమైనా హాని చేస్తుందేమోనని భయపడకుండా ఆ మూగజంతువులను రక్షి ంచాడు.వివరాలు ఇలా ఉన్నాయి మండల కేంద్రంలో తహసిల్దార్,ఎంపీడీవో కార్యాలయాలు నూతనంగా నిర్మిస్తున్న క్రమంలో పిల్లర్ల కోసం గుంతలు తీశారు.అటువైపుగా వెళ్ళిన రెండు కుక్క పిల్లలు గుంతలో పడిపోయాయి.అది గమనించిన రెవిన్యూ సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వర్తిస్తున్న ప్రసాద్ మానవత్వం చాటి గుంతలోకి దిగి కుక్క పిప్పల్ని కాపాడి బయటకు తీసుకు వచ్చారు.అధికారి చేసిన సాహసాన్ని స్థానికులు మెచ్చుకుంటున్నారు.మూగజీవాల పట్ల ఆయనకు ఉన్న ప్రేమను అందరూ అభినందించారు.

## హుజూర్నగర్‌లో మెగా జాబ్ మేళా

మోతె, అక్టోబర్ 22 ప్రభాత వార్త..



ఈనెల 25న హుజూర్నగర్‌లో జరగనున్న మెగా జాబ్ మేళాను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ వెంకన్న సూచించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ టెన్త్, ఇంటర్, డిగ్రీ, బీటెక్ విద్యార్హత కలిగిన నిరుద్యోగ యువతీ యువకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.పోస్టర్లపై ఉన్న స్కానర్ ద్వారా ముందస్తుగా నమోదు చేసుకోవచ్చని, లేదా ప్రత్యక్షంగా హాజరయ్యే అవకాశముందని తెలిపారు. అభ్యర్థులు ఐదు కాపీల రెజ్యూమ్‌లు, విద్యార్హతల జిరాక్స్ మేమోలు వెంట తీసుకురావాలని సూచించారు.నిరుద్యోగుల సౌకర్యార్థం మోతె మండల కేంద్రం నుండి బస్సులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. హుజూర్నగర్‌లో టిఫిన్, స్నాక్స్, భోజనాల వంటి సదుపాయాలు కల్పించినట్లు తహసీల్దార్ వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆంజనేయులు ,ఎస్సై అజయ్ కుమార్ ,తదితరులు పాల్గొన్నారు

## ప్రతి ఒక్కరూ ఆంజనేయస్వామి ఆశిస్సులు పొందాలి



చింతపల్లి,22అక్టోబర్,ప్రభాతవార్త:

ప్రతి ఒక్కరూ శ్రీ అభయాంజనేయస్వామి అనుగ్రహం పొందాలని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కంకణాల వెంకట్‌రెడ్డి అన్నారు.బుధవారం చింతపల్లి మండలం దేన్యతండా గ్రామపంచాయతీ పరిధిలోని గాసిరాంతండాలో శ్రీ అభయాంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు.ప్రతిఒక్కరూ ఆధ్మాత్మిక చింతన కలిగిఉండాలని అన్నారు.అనంతరం ఆలయకమిటి సభ్యులు వెంకట్‌రెడ్డిని శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల ఎస్టీసెల్‌అధ్యక్షుడు రమావత్ కొండల్ నాయక్,బిఆర్ఎస్ నాయకులు రమావత్ మాంత్యానాయక్,ఆలయ కమిటీ చైర్మన్ హరినాయక్, పంతు, పూజారులు జబ్బర్, సుందర్,ధౌరాజ్,తరుణ్,పుల్‌సింగ్,వినోద్,తదితరులు పాల్గొన్నారు.

## దైవచింతనతో మానసిక ప్రశాంతత



చింతపల్లి,22అక్టోబర్,ప్రభాతవార్త:

శ్రీ అభయాంజనేయస్వామి ఆశిస్సులు అందరిపై ఉండాలని,స్వామివారి అనుగ్రహం పొంది సుఖసంతోషాలతో ఉండాలని బిఆర్ఎస్‌పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు,దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు.బుధవారం చింతపల్లి మండలం దేన్యతండా గ్రామపంచాయతీ పరిధిలోని గాసిరాంతండాలో శ్రీ అభయాంజనేయస్వామి దేవాలయంలో 6వ వార్షికోత్సవం సందర్భంగా కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా రవీంద్రకుమార్ మాట్లాడుతూ దైవచింతనతో మానసికప్రశాంతత లభిస్తుందని,ప్రతి ఒక్కరూ ఆధ్యాక భావనలు కలిగి ఉండాలని అన్నారు.ఆలయకమిటీ సభ్యులు మాజీఎమ్మెల్యే రవీంద్రకుమార్‌ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో రమావత్ కొండల్,మత్యనాయక్,ఆలయ కమిటీ చైర్మన్ హరినాయక్,జబ్బర్,సుందర్, గౌరాజ్,తరుణ్,పుల్ సింగ్,వినోద్,తదితరులు ఉన్నారు.

## సిఐ రాజును కలిసిన వివిఆర్ ఫౌండేషన్ చైర్మన్

చింతపల్లి,22అక్టోబర్,ప్రభాతవార్త:



నాంపల్లి పోలీస్ స్టేషన్‌లో సిఐ రాజును వివిఆర్ ఫౌండేషన్ చైర్మన్ వరికుప్పల వెంకట్ రాములు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు.సామాజిక సేవా కార్యక్రమాలపై,ప్రజా సమస్యల పరిష్కారంపై చర్చించారు.ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పోలీసుల పాత్రను వెంకట్‌రాములు అభినందించారు.స్నేహపూరిత వాతావరణంలో సాగిన ఈ సమావేశంలో పోలీస్,ప్రజలమధ్య సమన్వయాన్ని మరింత బలపరచాలనే అభిప్రాయాన్ని వెంకట్‌రాములు వ్యక్తం చేశారు.సిఐకి వెంకట్‌రాములు ధన్యవాదాలుతెలుపుతూ భవిష్యత్తులో కూడా ఇలాంటి సహకారం కొనసాగుతుందని తెలిపారు.

# మునుగోడు వార్త

## కోటయ్యగూడెం మాదన్న చెరువును కృష్ణ నీటితో నింపాలి



చండూరు రూరల్,22అక్టోబర్,ప్రభాతవార్త:

కనగల్ మండలం కురంపల్లి గ్రామంలోగల ఎస్ఎల్‌బిసి మెయిన్ కెనాల్‌నుండి కోటయ్యగూడెం మాదన్నచెరువులోకి పైప్‌లైన్‌ద్వారా లిఫ్ట్ చేసి కృష్ణనీటితో చెరువును నింపాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి ఈ నెల 17 శుక్రవారం కోటయ్యగూడెం,ఉడుతలపల్లి,దుబ్బగూడెం,పడమటితాళ్లకు చెందిన రైతులు వినతిపత్రం అందజేశారు.వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ఇట్టి విషయంపై సంబందిత అధికారులను ఆదేశించడంతో,బుధవారం ఎమ్మెల్యే ఆదేశానుసారం ఇరిగేషన్ ఏఈ రఘు ఆ ప్రాంతాలకు విచ్చేసి కురంపల్లివద్ద మెయిన్ కాలువను పరిశీలించారు.ఆయన వెంట మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు కొరిమి ఓంకారం,ఉడుతలపల్లి గ్రామ మాజీ సర్పంచ్‌లు కావలి ఆంజనేయలు,మేకల యాదయ్య,మేకల వెంకన్న,తదితరులు ఉన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

చండూరు రూరల్,22అక్టోబర్,ప్రభాతవార్త:

మండల పరిధిలోని గుండ్రపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త కురుపాటి నగేష్ ఇటీవల గుండెపోటుతో మరణించారు.విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు బుధవారం నగేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి,బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ అండదండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.అనంతరం మండల కమిటీ ఆధ్వర్యంలో 55వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బొమ్మరబోయిన వెంకన్న,మహిళా అధ్యక్షురాలు పెండ్యాల గీత,బిఆర్ఎస్ రాష్టనాయకుడు ఎత్తపు మధుసూదన్‌రావు,ఉజ్జిని అనిల్‌రావు,బొడ్డు సతీష్‌గౌడ్,కురుపాటి సుదర్శన్,సామ్రాట్ కిరణ్,ఎలువర్తి జంగయ్య,కురుపాటి లింగస్వామి,తరి సురేష్,నాగరాజు, మహేశ్వరం వెంకన్న,లింగస్వామి,తదితరులు ఉన్నారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శ



చింతపల్లి,22అక్టోబర్,ప్రభాతవార్త:

చింతపల్లి మండలం తీదేడు(వెంకటంపేట) గ్రామానికి చెందిన ఇరువురు మృతుల కుటుంబాలను వేరువేరుగా మర్రు పాండురంగారావు బుధవారం పరామర్శించి ఆర్థిక సహకారం అందించారు.మండలంలోని తీదేడు(వెంకటంపేట) గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన శివర్ల రాములు కుటుంబాన్ని పాండురంగారావు పరామర్శించి,మృతుడి భార్య శివర్ల పుల్లమ్మకు వెయ్యి రూపాయలు,25 కిలోల బియ్యం అందించారు.అదేవిదంగా అదే గ్రామంలో గుండెపోటుతో మరణించిన గంటేల రాములు కుటుంబసభ్యులను పరామర్శించి, రాములు భార్య వెంకటమ్మకు వెయ్యి రూపాయలు,25కిలోల బియ్యం అందజేశారు. గ్రామంలో ఎవ్వరు చనిపోయినా ఆర్థిక సహకారం అందిస్తూ,తన ఔధార్యాన్ని చాటుకుంటున్నారు మర్రు పాండురంగారావు.ఈ కార్యక్రమంలో దాసరి శ్రీనివాస్‌యాదవ్,శివర్ల శంకర్‌యాదవ్,మర్రు మనీరావు,కాయితి శ్రీనివాస్‌రెడ్డి,శివర్ల పర్వతాలు,శివర్ల వెంకటయ్య,శివర్ల మల్లేష్,గొసుల అంజయ్య,రెడ్డి చంద్రయ్య,గంటేల ఆంజనేయులు,దాసరి మల్లయ్య,జక్కుల మల్లయ్య,దాసరి వెంకటయ్య,తదితరులు పాల్గొన్నారు.

# మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

కట్టంగూర్ ఎస్సై మునుగోటి రవీందర్



**కట్టంగూర్, అక్టోబర్ 22, ప్రభాతవార్త** గ్రామీణ ప్రాంత నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించే లక్ష్యంతో రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఈనెల 25న హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించే మెగా జాబ్ మేళాను మండలంలోని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కట్టంగూర్ ఎస్సై మునుగోటి రవీందర్ కోరారు. ఈ మేరకు మంగళవారం ఆయన పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలోని గ్రామీణ,పట్టణ ప్రాంతాలలోని టెన్త్, ఇంటర్, ఐటిఐ, డిప్లమా, డిగ్రీ,ఎంబీఏ బీటెక్, పీజీ,ఫార్మసీ విద్యా అర్హతలు కలిగిన 18 ఏళ్ల నుంచి 40 లోపు వయసు కలిగిన నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకుగాను ఈ మెగా జాబ్ మేళాలకు మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, తెలంగాణ డిజిటల్ ఎంప్లాయ్మెంట్ ఎక్స్చేంజ్ సహకారంతో హైదరాబాదు లాంటి పట్టణాలకు వెళ్లకుండా స్థానికంగా ఉపాధి కల్పించే లక్ష ్యంతో ఏర్పాటుచేసిన ఈ జాబ్ మేళాలో 250 కంపెనీలు హాజరై అర్హత కలిగిన వారిని ఉద్యోగాలకు ఎంపిక చేయనున్నట్లు వివరించారు. కట్టంగూరు మండల పరిధిలోని అన్ని గ్రామాలకు చెందిన యువతీ, యువకులు ఈ విషయాన్ని గమనించి మెగా జాబ్ మేళను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈనెల 25 శనివారం హుజూర్నగర్ లోని పేర్లి ఇన్ఫినిటీ ఇంటర్నేషనల్ స్కూల్ ఆవరణలో జరిగే జాబ్ మేళాకు వెళ్లదలచిన వారికోసం నకిరేకల్ నుండి బస్సు సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. అందువల్ల మండల యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉద్యోగాలు పొంది ఉన్నత స్థితికి చేరుకోవాలని ఎస్సై రవీందర్ ఆకాంక్షి ంచారు.

## పోలీస్ అమరవీరుల త్యాగం చిరస్మరణీయం

ఎస్సై మునుగోటి రవీందర్

**కట్టంగూర్, అక్టోబర్ 22, ప్రభాతవార్త** శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరుల త్యాగం చిరస్మరణీయమని కట్టంగూర్ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ మునుగోటి రవీందర్ స్మరించారు. సిమీ ఉగ్రవాదుల చేతిలో హతమైన మండలంలోని ఐటిపాముల గ్రామానికి చెందిన పోలీస్ కానిస్టేబుల్ చేగోని నాగరాజు పోలీస్ అమర వీరుల డే పురస్కరించుకొని బుధవారం ఐటిపాముల గ్రామంలోని దివంగత నాగరాజు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా ఎస్సై రవీందర్ మాట్లాడుతూ సూర్యాపేట హైటెక్ బస్టాండ్ లో సిమీ ఉగ్రవాదులు కాల్పులు జరపగా వారిని వెతికే క్రమంలో ఉగ్రవాదుల చేతిలో కానిస్టేబుల్ నాగరాజు వి రోచితంగా పోరాడి వారి తూటాలకు బలై దేశ రక్షణ కోసం ప్రాణాలర్పించిన గొప్ప పోరాట యోధుడని కీర్తించారు. ఆయన స్మారకార్థం గ్రామంలో విగ్రహం ఏర్పాటుచేసి కార్యక్రమాలు నిర్వ



హించడం ఆయన మరణానికి గ్రామస్తులు అందించిన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో దివంగత నాగరాజు తండ్రి చేగోని శ్రీమన్నారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్ది సుక్కయ్య క్కయ్య గౌడ్, పోలీస్ సిబ్బంది బండారు సతీష్, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొని నివాళు లర్పించారు. నాగరాజు సేవలను కీర్తిస్తూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు.

## కార్తీక మాసం సందర్భంగా ఆకాశ దీపం

నార్కెట్పల్లి ప్రభాతవార్త అక్టోబర్ 22



పరమేశ్వరునికి ప్రీతికరమైనటువంటి కార్తీకమాస ఉత్సవాలలో భాగంగా మంగళవారం ప్రదోషకాలంలో కార్తీక మాస ఆరంభం సందర్భంగా పట్టణ కేంద్రంలోని బస్టాండ్ వెనుక గల శ్రీ శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఆకాశ దీపాన్ని ఆలయ అర్చక దంపతులు నీడిగొండ భగవాన్ శర్మ కళ్యాణి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఆలయ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ మంగమ్మ దంపతులు భక్తులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆకాశదీప ఆరోహణ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించే స్వామివారిని కొలుచుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ఆలయంలో కార్తీకమాసోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామని,ప్రతిరోజు ప్రాతః, ప్రదోషకాలంలో,పూజా కార్యక్రమాలు, కార్తీక సోమవారాలు, ప్రత్యేక అభిషేకములు,కార్తీక పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నామని,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని అన్నారు. కార్తీక మాసం సందర్భంగా నిత్యం నిర్వహించే పూజాది కార్యక్రమాలకు ఉత్సవాలకు భక్తులు తమ దాతృత్వంతో సహకరించాలని కోరారు.

## యువత ప్రాణాలు కోల్పోవడం బాధాకరం

నార్కెట్పల్లి ప్రభాతవార్త అక్టోబర్ 22

ఈ మధ్యకాలంలో చాలామంది యువత రోడ్డు ప్రమాదాల కారణంగా ప్రాణాలు కోల్పోవడం పట్ల ప్రాణాలు కోల్పోవడం బాధాకరంగా ఉందని మాజీ ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు పాశం శ్రీనివాసరెడ్డి అన్నారు. ఇటీవల కొద్ది రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో నార్కెట్పల్లి పట్టణానికి చెందిన నడింపల్లి శ్రీహర్ష యాదవ్ హైదరాబాద్ లో జరిగిన దురదృష్టకర రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జేరిపోతుల భరత్ తో కలిసి ఆ యువకుని భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ప్రాణ నష్టం సమాజానికి, కుటుంబానికి తీరని లోటని, కుటుంబానికి తన ప్రగాఢ





సానుభూతిని తెలిపారు. సమాజంలో నలుగురికి తోడ్పడాలని సామాజిక స్పృహ కలిగిన కుటుంబ సభ్యులు తమ కుమారుని అవయవాల ద్వారా మరో నలుగురికి జీవన దానం అవుతుందని అవగాహన చేసుకుని అవయవ దానం చేయడం ప్రతి ఒక్కరికి ఆదర్శనీయమన్నారు. నివాళులర్పించిన వారిలో జిల్లా కాంగ్రెస్ నాయకులు ప్రజ్ఞపురం సత్యనారాయణ, జాల సైదులు యాదవ్, ప్రజ్ఞపురం విజయ సింహ, జిల్లా చిన్న, సూరబోయిన ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన సీఈవో

ప్రభాతవార్త కేతేపల్లి అక్టోబర్ 22

ఈరోజు కేతేపల్లి మండలంలో చీకటిగూడెం పాస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా అధికారి పరిషద్ సీఈవో, బి. ఎంపీడీవో శ్రీనివాస రావు,నల్గొండ తనిఖీ చేయటం జరిగింది. ధాన్యం కొనుగోలు కేంద్రంలో మౌలిక వసతులు,ఇప్పటివరకు ధాన్యం కొనుగోలు వివరాలు అడిగితెలుసుకున్నారు.అదేవిధంగా కేంద్రం నిర్వాహకులు నాణ్యమైన ధాన్యాన్ని రైతుల నుండి కొనుగోలు చేసి త్వరితాగతిన మిల్లులకు పంపించాలని,దిగుమతి అయిన ధాన్యం ట్రక్ షీట్స్ వెంటనే తెచ్చుకొని బిల్స్ చేసి త్వరగా రైతులకు ఎం ఎస్ పి ధర చెల్లించాలని ఆదేశించారు. రైతులు తప్పనిసరిగా తమ ధాన్యాన్ని తాళు గింజలు లేకుండా శుభ్రం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో, ఎంపీడీవో బి. శ్రీనివాస రావు, ఏఒ, బాలరాజు, ఏ ఈ ఓ పురుషోత్తం హాజరు కావడం జరిగింది.






## ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి

ప్రభాతవార్త నకిరేకల్ అక్టోబర్ 22



నకిరేకల్ పట్టణ కేంద్రంలోని చీమలగడ్డ నందు గల పిఏసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య సంద ర్శించారు, ఈ సందర్భంగా ధాన్యం అమ్మకానికి రోజుల తరబడి ఎదురు చూస్తున్న రైతులతోఆయన మాట్లాడారు,ప్రభుత్వం నిరక్ష ్య ధోరణి కారణం గానే కొనుగోళ్లు ఆలస్యం అవుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అధికారులు, మిల్లర్ల మధ్య సమన్వయ లోపం కారణం గానే రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి ఆరో పించారు. ప్రభుత్వం చొరవ తీసుకొని అధికారులు మిల్లర్లను సమన్వయం చేసి కొనుగోళ్లు వేగవంతం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ నాయకులు గుర్రం గణేష్, నాగేశ్వరరావు, మాజీ వార్డ్ కౌన్సిలర్లు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శేఖర్ మృతి పట్ల సంతాపం తెలిపిన నాయకులు

నార్కెట్పల్లి ప్రభాతవార్త అక్టోబర్ 22



నార్కెట్పల్లి పట్టణానికి చెందిన కొత్త యాదయ్య కుమా రుడు కొత్త చంద్రశేఖర్ సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందారు. యుక్త వయసులో తల్లి దండ్రులకు అండదండగా ఉండవలసిన యువకుడు ప్రాణాలు కోల్పోవడం పట్ల గ్రామస్తులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. గ్రామానికి చెందిన పలువురు నాయకులు శేఖర్ మృతదేహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. నివాళు లర్పించిన వారిలో మాజీ ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు పాశం శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జేరిపోతుల భరత్, బోడా శంకర్,అలుగుబెల్లి నర్సిరెడ్డి, జిల్లా చిన్న,మంద శ్రవణ్,సూరబోయిన ప్రసాద్, రాగిరి శివ శంకర్, నాగరాజు, సాయి తదితరులున్నారు. అనంతరం శేఖర్ అంతిమ యాత్రలో గ్రామస్తులతో కలిసి పాల్గొన్నారు,వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

## శేఖర్ మృతి పట్ల సంతాపం ఆర్థిక సహాయం

**నార్కెట్పల్లి ప్రభాతవార్త అక్టోబర్ 22** నార్కెట్పల్లి పట్టణంలో జరిగిన దురదృష్టకర రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన కొత్త చంద్ర శేఖర్ భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకూరలు జాల మంజుల సైదులు యాదవ్.ఈ కార్యక్రమం లో మట్టపల్లి నాగరాజు,గల్లీ మల్లేష్,కల్లూరు నాగరాజు,కమ్మనబోయిన రాజు తదితరులు పాల్గొన్నారు.

# తేమ పేరుతో దోపిడీకి తెరలేపిన మిల్లర్స్

**ఒక లారీ లోడుకు 13 క్వింటాలు దాన్యం కట్ చేయడం తీవ్రమైన అన్యాయం**
**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు పాలడుగు నాగార్జున డిమాండ్**





**నల్గొండ రూరల్ అక్టోబర్ 22, ప్రభాతవార్త:** రైతుల ధాన్యం మ్యాచర్ 17 వచ్చిందని ధాన్యం తడవలేదని కొనుగోలు చేసి చిట్యాల రైస్ మిల్లుకు పంపితే రైస్ మిల్లర్లు 13 క్వింటాళ్ల ధాన్యం కోత కోశారని ఇది చాలా అన్యాయమని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున అన్నారు. బుధవారం నల్గొండ మండలం ముషంపల్లి గ్రామంలో ఐకెపి కేంద్రంలో తడిసిన ధాన్యాన్ని పరిశీంచారు.ఆయన ఈ సందర్భంగా మాట్లా డుతూ.. జిల్లాలో వడ్ల కొనుగోలు కేంద్రాలకు రైస్ మిల్లర్స్ అలాట్ చేయకపోవడం నిర్లక్ష్యానికి నిదర్శనం అని అన్నారు. దోపిడీ చేయడానికి మిల్లర్స్ కు అవకాశం కల్పించినట్లు అవుతుందని తెలిపారు. నల్లగొండ మండలం ముషంపల్లి గ్రామ రైతుల ధాన్యాన్ని నల్లగొండ పరిధిలోని రైస్ మిల్లర్లకు తరలించకుండా చిట్యాలకు తరలించడంలో అంతర్యం ఏమిటని తెలిపారు. రైతులు తమ రక్తం చెమటతో పండించిన వరి పంటను ఐకెపి కేంద్రాలకు తరలించి రాసులుగా వేసారని, పట్టాలు కప్పినప్పటికీ భారీ వర్షాలతో గాలులు వీచి పట్టాలు ఎగిరిపోవడంతో ధాన్యం తడిసి ముద్దయిందని తెలిపారు. ఐకెపి కేంద్రాలలో సరైన వసతులు, భూమి సదుపాయాలు లేక రైతులు తీవ్ర నష్టాలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.పాలడుగు నాగార్జున తెలిపారు, "తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం తిరస్కరించడం అన్యాయం. రైతుల పక్షాన ప్రభుత్వం నిలబడి వెంటనే ఆ ధాన్యాన్ని కొనుగోలు చేయాలి. మెచ్యూర్ పేరుతో వారాల తరబడి రైతులను కేంద్రాల్లో వేధించడం సరికాదు," అని అన్నారు.తేమ శాతాన్ని 20 వరకు పెంచి తడిసిన ధాన్యాన్ని సడలింపుతో కొనుగోలు చేయాలని, రైతులకు కనీసం పట్టాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు."రైతులు తమ జీవితాధారం అయిన పంటను రక్షించుకోలేని పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం తక్షణమే ముందుకు వచ్చి నష్టపోయిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలి. లేనిపక్షంలో రైతులు నిరసనలకు దిగే పరిస్థితి వస్తుంది," అని పాలడుగు నాగార్జున హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు కొండ అనురాధ, మండల కార్యదర్శి నలపరాజు సైదులు, సిపిఎం మండల కమిటీ సభ్యులు జిల్లా అంజయ్య, ఓలే సత్యనారాయణ, బొల్లు రవీంద్ర కుమార్, కొండ వెంకన్న, రైతులు ఎర్రమాద బాబురెడ్డి, కండె యాదగిరి, శివ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం తడవకుండా కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**





**నల్గొండ రూరల్ అక్టోబర్ 22, ప్రభాతవార్త:** నల్గొండ మండలం ముషంపల్లి, జికె అన్నారం గ్రామాలలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రైతులు సరైన తేమ శాతంతో కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకొని వస్తే వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలన్నారు. ఒకవేళ తేమ, తాలు, తరుగు తదితర కారణాలవల్ల కొనుగోలు కేంద్రాలలో దాన్యం ఉండాల్సి వస్తే వర్షానికి తడవకుండా అవసరమైన టార్పాలిన్లు, ఇతర అన్ని ఏర్పాట్లు పక్కాగా ఉండాలని చెప్పారు. ఎట్టి పరిస్థితులలో దాన్యం తడవకుండా చూసుకోవాలని, ఈ విషయంలో రైతులు సైతం ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, రైతులు ధాన్యం వద్దే ఉండి తడవకుండా చూసుకోవాలని చెప్పారు. అనంతరం జిల్లా కలెక్టర్ కనగల్ మండలం, పర్వతగిరి గ్రామంలోని వెంకట సాయి రైస్ మిల్లును తనిఖీ చేసి ధాన్యం ఎగుమతి, దిగుమతులను వేగవంతం చేయాలని, లోడింగ్ అన్లోడింగ్ లో జాప్యం చేయవద్దని వర్షం వస్తే ఇబ్బంది అవుతుందని అన్నారు .ఇక్కడ హమాలీల సంఖ్య తక్కువగా ఉన్నదని తెలుసుకొని తక్షణమే ఎక్కువ మంది హమాలీలను ఏర్పాటు చేసి అన్లోడింగ్ చేయాలని ఆదేశించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె .శ్రీనివాస్, నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, ధాన్యం సేకరణ నల్గొండ జిల్లా ప్రత్యేక అధికారి నాగేశ్వరరావు, మార్కెటింగ్ శాఖ ఏడి ఛాయాదేవి, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ గోపికృష్ణ, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేష్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, జిల్లా సహకార అధికారి పత్యా నాయక్, కనగల్ తహసిల్దార్ పద్మ, తదితరులు ఉన్నారు.

## లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

**ప్రభాతవార్త నకిరేకల్ అక్టోబర్ 22**

నార్కెట్పల్లికి చెందిన దుర్గం రుషికేశ్ సోమవారం రాత్రి జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ప్రస్తుతం ఎల్బీనగర్ కామినేని హాస్పిటల్లో చికిత్స పొందుతున్నాడు. వైద్యానికి డబ్బులు లేక ఇబ్బంది పడుతున్నారని తెలుసుకొని నకిరేకల్ కి చెందిన లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ వారు రుషికేశ్ చికిత్సకు ఇరవై వేల రెండు వందల రూపాయలు సాయం అందించి మానవత్వం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ ప్రతినిధులు బ్రహ్మదేవర నరేష్, కర్నాటి నరేష్, గుండు విక్రమ్, చిట్టిప్రోలు హరిప్రసాద్, ఆపద్బాంధవు ఫౌండేషన్ ఛైర్మెన్ పంజాల శశికుమార్, మనం ఫౌండేషన్ చైర్మన్ దైద నాగరాజు తదితరులు పాల్గొన్నారు. ఆ కుటుంబం లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ కి ధన్యవాదాలు తెలియజేశారు.



## పండుగ శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

**నార్కెట్పల్లి ప్రభాతవార్త అక్టోబర్ 22**



దీపావళి పండుగ సందర్భంగా నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశమును నార్కట్పల్లి మండలం మాజీ జడ్పిటిసిలు దూదిమెట్ల సత్తయ్య యాదవ్ అలుగుబెల్లి రవీందర్ రెడ్డిలు బుధవారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకొని మిఠాయిలు శాలువాలతో పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం రానున్న ఎన్నికలలో పోటీ చేసేందుకు ఇద్దరు పిల్లల నిబంధనలను ఎత్తివేసినందుకు ప్రత్యేక శుభాకాంక్షలు, కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సిలివేరు జ్ఞానేశ్వర్ గిరి, మేడబోయిన రాంబాబు,దోసపాటి వేణు తదితరులు పాల్గొన్నారు.




## ఏబీవీపీ ఆధ్వర్యంలో కొమరం భీమ్ జయంతి వేడుకలు

**దేవరకొండ, అక్టోబర్ 22, ప్రభాత వార్త:**



ఏబీవీపీ దేవరకొండ నగర శాఖ ఆధ్వర్యంలో బుధవారం దేవరకొండ పట్టణంలో కొమరం భీమ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం నల్లగొండ విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ యలమల గోపీచంద్ మాట్లాడుతూ కొమరం భీమ్ ఆదివాసిల హక్కుల కోసం పోరాడిన మహావీరుడు అన్నారు. బ్రిటిష్ పాలనతో పాటు నిజం ప్రభుత్వానికి వ్యతిరేకంగా గోండుల హక్కులు రక్షించడానికి ఆయన ధైర్యంగా ఎదిరించాలన్నారు. జల్ జంగల్ జమీన్ మా హక్కు అనే నినాదంతో గిరిజనుల ఆస్తి, భూమి, అడవుల మీద హక్కుల కోసం ఉద్యమాన్ని ప్రారంభించారని, భీమ్ పోరాటం ప్రజలకు న్యాయం తెచ్చే దిశగా సాగిందన్నారు. ఆయన ధైర్యం, త్యాగం, నాయకత్వం వల్ల ఆయన పేరు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందని చెప్పారు. హేమ సుందర్, పగిళ్ల విక్రమ్, రాజు, రాకేష్, తదితరులు ఉన్నారు.

## దశల వారీగా మౌలిక సదుపాయాలకు కృషి

**ఎమ్మెల్యే వేముల....**



**ప్రభాతవార్త నకిరేకల్ అక్టోబర్ 22** దశల వారీగా మున్సిపాలిటీ లో మౌలిక సదుపాయాలకు కృషి చేస్తామని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. బుధవారం నాడు నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని 01,08,09 వార్డులో రూ. 1 కోటి, 55 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న సిసి డ్రెన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నకిరేకల్ పట్టణంలో చాలా చోట్ల డ్రెయినేజీ అస్తవ్యస్తంగా ఉన్నదిని గమనించి.మొదటగా ఒకటి,ఎనిమిది, తొమ్మిది, వార్డుల్లో నేడు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకుంటున్నాము.ఈ మున్సిపాలిటీలో దశాల వారిగా డ్రైనేజి వ్యవస్థ నుబాగు చేస్తాం.ఈ నెలలో టౌన్ లో సిద్ధం ఐతున్న 100 పడకల ఆసుపత్రిని ప్రజలకు అందుబాటులోకి తెస్తాం.ఈ నియెజకవర్గంలో ఐటి కళాశాల మంజురూ చేయాలని ముఖ్యమంత్రిని విజ్ఞప్తి చేశాం. బ్రహ్మణవెల్లంల, పిల్లాయిపల్లి, ధర్మరెడ్డి కాలువను ద్వారా చెరువుల్ని నింపుతున్నాము. ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపాలిటీ చైర్ పర్సన్ చౌగోని రజిత శ్రీనివాస్, వైస్ చైర్మన్ మురారి శెట్టి ఉమారాణి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పన్నాల రాఘవరెడ్డి, లింగాల వెంకన్న, వార్డ్, కౌన్సిలర్లు, నాయకులు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడం అభినందనీయం

### ఉచిత కంటి చికిత్స శిబిరాన్ని ప్రారంభించిన ఎంఎల్ఏ వీరేశం, కలెక్టర్ హనుమంత రావు

**రామన్నపేట, అక్టోబర్ 22 ప్రభాతవార్త** గ్రామీణ పేద ప్రజలకు ఉచితంగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించడం అభినందనీయమని ఇలాంటి దాతలు ముందుకొచ్చి అనేక గ్రామాల్లో కంటిచూపును అందించాలని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మునిపంపుల గ్రామంలో దేవి రెడ్డి రామ్ రెడ్డి జ్ఞాపకార్థం శంకర్ నేత్రాలయ కంటి ఆసుపత్రి డాక్టర్లతో దేవి రెడ్డి సావిత్రమ్మ, వీరేందర్ రెడ్డి ఆర్థిక సహకారంతో బుధవారం ఉచిత కంటి పరీక్ష శిబిరం ప్రారంభించారు. మండలంలో సుమారుగా 14 గ్రామాలకు 8 రోజులపాటు నిర్వహించే ఈ ఉచిత కంటి పొర చికిత్స శిబిరం ప్రారంభోత్సవం భగత్ సింగ్ విజ్ఞాన కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన శాసనసభ్యులు వేముల వీరేశం,జిల్లా కలెక్టర్ హనుమంతరావులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న తీవ్రమైన సమస్యల్లో కంటిచూపు సమస్య ఒకటని ,కనీసం వైద్యం చేయించుకోవడానికి గ్రామీణ ప్రజల దగ్గర డబ్బులు లేక, కనీస అవగాహన లేక కంటి చూపు మందగించి దీర్ఘకాలికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, మానవత్వంతో ఇలాంటి దాతలు ముందుకు రావడం అభినందనీయమని వారన్నారు. ప్రజలందరూ ఈ కంటి చూపు చికిత్స శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మనోహర్, సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ (ఎస్పీ ) గుమ్మి చక్రవర్తి రెడ్డి,



నిర్వాహకులు దేవి రెడ్డి సావిత్రమ్మ, దేవిరెడ్డి పద్మ వీరేందర్ రెడ్డి, టాస్క్ చైర్మన్ సింగిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, పిడి ఉపేందర్ రెడ్డి, స్థానిక తహసిల్దార్ లాల్ బహదూర్, ఎంపీడీవో రాములు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సింగిరెడ్డి మల్లారెడ్డి, కుటుంబ సభ్యులు గుమ్మి రామ్ రెడ్డి, వెంగల్ రెడ్డి, శంకర్ నేత్రాలయ కోఆర్డినేటర్ భానుప్రకాష్,సభాధ్యక్షులు తో లుపునూరి చంద్రశేఖర్, నిర్వాహకులు గాదె శోభా రాణి, బొడ్డుపల్లి వెంకటేశం, గంటెపాక శివ కుమార్, కట్ట యాదయ్య, మన్నెం పద్మారెడ్డి, ఉడుతల శ్రీనివాస్,తాళ్లపల్లి జితేందర్, ఉయ్యాల నర్సింహా, బాదే బిక్షం, జోగుల సాయి కుమార్, చింత గిరి బాబు, తోలుపునూరి శ్రీనివాస్, బత్తిని సందీప్, మేడి అరుణ్, బూడిద ఆదిత్య, మచ్చగిరి, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీల ఆరోగ్యంపై వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక దృష్టి సాధించాలి

### జిల్లా కలెక్టర్ ఎం .హనుమంతరావు



**భువనగిరి అక్టోబర్ 22 ప్రభాతవార్త:** జిల్లాలో మాతృ మరణాలు జరగకుండా గర్భిణీ ల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించి గర్భిణీలకు తగు సూచనలు, సలహాలు, చికిత్స అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు వైద్య ఆరోగ్యశాఖ వైద్యులను, సిబ్బంది కి ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మాతృ మరణాలపై నిర్వహించిన సమీక్ష సమావేశంలోఅయన పాల్గొని సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మాతృ మరణాలు సంభవించకుండా గర్భిణీ స్త్రీల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు.గర్భిణీ స్త్రీల ( జనన పూర్వ సంరక్షణ సేవలు) మెరుగుపరచాలని, గర్భిణీ స్త్రీల ఆరోగ్యం పై ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు ఫాలో అప్ చేయాలన్నారు హై రిస్క్ గర్భిణీ స్త్రీలను గుర్తించి వారి వైద్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. జిల్లాలో జరిగిన మాతృ మరణాలలో 4 మాతృ మరణాలపై సమీక్ష జరిపారు.జిల్లా వైద్య ఆరోగ్య అధికారులు , సిబ్బంది గర్భిణీ స్త్రీల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, సరైన సమయంలో చికిత్సలు అందించి ఇకముందు మాతృమరణాలు జరగకుండా చూడాలని ఆదేశించారు. గర్భిణీ లకు సకాలంలో వ్యాక్సినేషన్ కూడా నిర్వహించాలని కోరారు.ఏఎన్ఎం, ఆశా గృహ సందర్శన చేసి గర్భిణీ స్త్రీల నమోదు సకాలంలో చేసి వారికి వ్యాక్సినేషన్, మాత్రలు, చికిత్సలు అందించాలని ఆదేశించారు. హై రిస్క్ కేసులను సకాలంలో గుర్తించి గర్భిణి సమయంలో మరియు కాన్పు సమయంలో ఇబ్బంది కలగకుండా తల్లి బిడ్డ క్షేమంగా ఉండేటట్టు వైద్య సిబ్బంది ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కోరారు. అవసరమైతే కాన్పు కోసం రిఫరల్ ఆసుపత్రికి పంపాలని సూచించారు. యూపీహెచ్ సి లో గల సిబ్బంది మెడికల్ ఆఫీసర్లు, సూపర్వైజర్లు, ఏఎన్ఎం,ఆశా వర్కర్లు గర్భవతుల ఆరోగ్య స్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకొని తగు సూచనలు, సలహాలు , చికిత్స అందించాలని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకం కలిగేలా గర్భిణీ స్త్రీలపై ప్రేమ, ఆప్యాయతతో మాట్లాడాలన్నారు. సాధ్యమైనంతవరకు నార్మల్ డెలివరీ అయ్యేలా చూడాలన్నారు.హై రిస్క్ కేసులను సకాలంలో గుర్తించి సరైన సమయంలో చికిత్స అందించి తల్లి బిడ్డ క్షేమంగా ఉండేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నా రు. ఈ సమావేశంలో అడిషనల్ ఏ. కలెక్టర్ భాస్కర్ రావు , జిల్లా వైద్యాధికారి డాక్టర్ మనోహర్ జిల్లా ఉప వైద్యాధికారి చౌటుప్పల్ డివిజన్ ,పోగ్రామ్ ఆఫీసర్ ఎంహెచ్ఎన్ డాక్టర్ యశోద, డిప్యూటీ డాక్టర్ శిల్పిని ,భువనగిరి డివిజన్ డాక్టర్ ఇంద్రాణి ,స్త్రీ వైద్య నిపుణురాలు, డాక్టర్ కవిత ,పీడియాట్రిషన్, డాక్టర్ ప్రభాకర్ ,ఐఎంఏ ప్రెసిడెంట్, డిసిహెచ్ఎస్ డాక్టర్ చిన్నా నాయక్, మండల వైద్యాధికారులు, హెల్త్ సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు , ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషీ

**అడ్డగూడూరు, అక్టోబరు 28 ప్రభాత వార్త:**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తోందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. బుధవారం ఆయన స్వగ్రామం ధర్మారంలో రూ.కోటి రూపాయల ఎస్ డీఎఫ్ నిధులతో నూతన ప్రాథమిక పాఠశాల తరగతి గదుల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ధర్మారం, రాపాక, చౌళ రామారం, కోటమర్తి గ్రామాల్లో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి, వైస్ చైర్మన్ చేడే చంద్రయ్య, కాంగ్రెస్ మండలాధ్యకుడు నిమ్మనగోటి జోజి, మోత్కూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, డైరక్టర్లు బాలెంల విద్యసాగర్, చిత్తలూరి సోమన్న సీనియర్ నాయకులు పాశం సత్య నారాయణ, ఇటీకాల చిరంజీవి, బాలెంల సైదులు. అదికారులుపాల్గొన్నారు.



# ఘనంగా పింగల్ రెడ్డి జన్మదిన వేడుకలు

**బీబీనగర్, అక్టోబర్ 22 ప్రభాతవార్త:**



కాంగ్రేస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా మండల కేంద్రంలో పింగల్ అన్న సేవాదల్ ఆధ్వర్యంలొ వేడుకలు నిర్వహించారు. పింగల్ అన్న సేవాదల్ అద్యక్షులు ఎండీ .మోయిన్ శాలువాతో సన్మానించి ,పుష్ప గుచ్చాన్ని అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియ చేశారు.ఈ కార్య క్రమంలో మండల మాజి కోఅప్షన్ సబ్యులు ఎండీ .అక్బర్, పింగల్ అన్న సేవాదల్ గౌరవ అద్యక్షులు కాసుల రఘునందన్ గౌడ్, తుమ్మల నరసింహ్మా రెడ్డి, తంగళ్లపల్లి రవి కుమర్,ఎలుగల నరేందర్,శేకర్,కాసుల అజయ్ కుమార్,గండు రమేశ్,ఉట్కూరి నాని తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరి వార్త

# ధాన్యం కొనుగోళ్లు షురూ..

**బీబీనగర్, అక్టోబర్ 22 ప్రభాతవార్త:**



ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్లు పిఎసిఎస్ ద్వారా చేపట్టేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకొని ఆదివారం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. మక్త అనంతారం, వెంకిర్యాల, పల్లెగూడెం, రాఘవాపురం, రుద్రవల్లి, బట్టు గూడెం, నీల తండా, మాదారం, రావి పహాడ్, మగ్దూంపల్లి, గొల్లగూడెం, గూడూరు, జైనపల్లి, కొండమడుగు, నెమురగొముల గ్రామాలలో ఆదివారం ప్రారంభించారు. ఇటీవల చిన్న రావులపల్లి గ్రామంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్డీవో కృష్ణారెడ్డి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోని రైతులు తమ ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధరను పొందాలని అన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. ప్రభుత్వం అందించే సన్న వడ్లకు 500 బోనస్ ను రైతులు సద్విని చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్యాంసుందర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ గడ్డం బాలక్రిష్ణ గౌడ్,మాజీ చైర్మన్ వాకిటి సంజీవరెడ్డి,చింతల శ్రీనివాస్ రెడ్డి, సురకంటి బాల్ రెడ్డి, బద్దం అంజిరెడ్డి,జిట్టా నర్సిరెడ్డి,భానోత్ మధు నాయక్,సంకురి నాగరాజ, గడ్డం బాల్ రెడ్డి, కృష్ణారెడ్డి గ్రామ మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు ఆయా గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు రైతులు పాల్గొన్నారు.

# పర్రెపాటి వెంకటయ్య మరణం తీరని లోటు

### తెలంగాణ రాష్ట్ర పోలీసు కంప్లైంట్స్ అథారిటీ మెంబర్ డా. వర్రె వెంకటేశ్వర్లు

**మోత్కూర్ అక్టోబర్ 22 ప్రభాతవార్త** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలం సదర్శాపూర్ గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్, డీలర్ పర్రెపాటి వెంకటయ్య అకాల మరణం తీరని లోటని తెలంగాణ రాష్ట్ర పోలీసు కంప్లైంట్స్ అథారిటీ మెంబర్ డా. వర్రె వెంకటేశ్వర్లు అన్నారు.బుధవారం మృతుని తల్లి రామచంద్రమ్మ, భార్య వినోద, కుటుంబ సభ్యులను ఆయన స్వయంగా పరామర్శించారు.ఈ సందర్భంగా వెంకటయ్య భౌతిక ఖాయం పై పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డా. వర్రె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వెంకటయ్య విద్యార్థి నాయకునిగా నీతి, నిజాయితీతో చురుకుగా పని చేశారని, గ్రామ అభివృద్ధి కి ఎనలేని సేవలు చేశారని ,వెంకటయ్య మరణం తీరని లోటన్నారు.

# విద్యార్థినుల సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

### జిల్లా న్యాయ సేవ సంస్థ కార్యదర్శి మాధవి లత



**భువనగిరి రూరల్ అక్టోబర్ 22 ప్రభాతవార్త:** జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ జిల్లా అధ్యక్షులు, ప్రధాన న్యాయ మూర్తి ఎ. జయరాజు సూచనల మేరకు సంస్థ కార్యదర్శి వి మాధవిలత భువనగిరిలోని ఎస్. సి ప్రి మెట్రిక్ ,ఎస్.సి పోస్ట్ మెట్రిక్, బాలికల,ఎస్. టి ఇంటర్, డిగ్రీ బాలికల వసతి గృహాలతో పాటు కస్తూరిభా గాంధీ బాలికా విద్యాలయములను బుధవారం సందర్శించి వసతుల గుర్తించి విద్యార్థినులతో ముఖాముఖి అడిగి తెలుసు కున్నారు. వంట చేసిన పదార్థాలను పరిశీలించారు.విద్యార్థినుల వసతుల లేమిపై ప్రత్యేక దృష్టి సారించి సత్వర చర్యలు చేపట్టాలని సూచించారు.

# అందరూ ఆధ్యాత్మిక బావనతో మెలగాలి

మిర్యాలగూడ, అక్టోబర్ 22 ప్రభాతవార్త:







ప్రజలందరూ శాంతి సామరస్యాలతో మెలిగి పరమత సహనాన్ని పాటించి ఆధ్యాత్మిక భావనలతో ఉండాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణన్ అమిత్ మాలేపాటి అన్నారు. కార్తీక మాసాన్ని పురస్కరించుకొని స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాధవి దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఆయన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పూజ వరకు బి ఎల్ ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో అయ్యప్ప, శివ స్వాములు దుర్గామాత మాలా ధారణ భవాని మాత స్వాములు కొరకు ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమం మధ్యాహ్నం 12 గంటల నుండి రెండు గంటల వరకు నిర్వహిస్తున్నందున ఈ అవకాశాన్ని వివిధ రకాల మాలాధారణ స్వాములు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్ దేశి రెడ్డి శేఖర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, వ్యాపారవేత్త గుడిపాటి నవీన్ కుమార్, 25 వ ఇంచార్జ్ గోదాముల జానకి రామ్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అజారుద్దీన్, నాయకులు చిలుకూరి బాలు, పొదిల వెంకన్న యాదవ్, ఆంగోత్ చక్రి నాయక్, సిద్దు నాయక్, బల్లుగు శ్రీనివాస్, పుట్టపాక శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా స్థానిక కోదండ రామాలయం లో స్వాముల వరకు 41 రోజులకు చేపట్టే అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ ప్రారంభించారు. అనంతరం 50వేల రూపాయల విరాళాన్ని ప్రకటించిన ఆయన దాతల సహకారంతో ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో దామచర్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గాజుల శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.




## దాతల సహకారం మరువలేనిది అధ్యక్షులు సాయిలు యాదవ్

మిర్యాలగూడ. అక్టోబర్ 22 ప్రభాతవార్త



దేవాలయ అభివృద్ధికి దాతల సహకారం మరువలేనిదని సీతారామాంజనేయ స్వామి దేవాలయ అధ్యక్ష, కార్యదర్శులు గొల్లగోపు సాయిలు యాదవ్, ఐరవెంటి రవీందర్ లు అన్నారు. కార్తీకమాస ప్రారంభం సందర్భంగా ఆలయం మండపం నిర్మాణ దాతలు పందిరి రామకృష్ణ, నాగలక్ష్మి, రవీంద్రనాథ్, లక్ష్మి సరస్వతి, కోమన్ కుమార్ సత్య శ్రీలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు కొండపాక వెంకటాచార్యులు, గుర్రం గోవర్ధన్, చామల సైదులు, గోనుగుంట్ల మాధవరావు, లక్ష్మమ్మ, జనార్ధన్, మట్టయ్య, ఎల్లయ్య, నారాయణ అంజయ్య రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఇన్సూరెన్స్ ఉద్యోగుల పోరాట ఫలితంగానే జీఎస్టీ రద్దు

ఐసిఈయు సికింద్రాబాద్ డివిజన్ కార్యదర్శి డి.యస్.రఘు

**మిర్యాలగూడ, అక్టోబర్ 22, ప్రభాతవార్త** బీమా పాలసీలపై జీఎస్టీ రద్దు చేస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (అఖిల భారత బీమా ఉద్యోగుల సంఘం) పోరాట ఫలితమే అని సంఘం సికింద్రాబాద్ డివిజన్ ప్రధాన కార్యదర్శి డీ.ఎస్.రఘు అన్నారు. ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ మిర్యాలగూడ శాఖ సర్వసభ్య సమావేశం మంగళవారం రాత్రి మిర్యాలగూడ పట్టణం లో జరిగింది. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా కామ్రేడ్ డి.యస్.రఘు మాట్లాడుతూ ఎంపీలు, ఎమ్మెల్యేలను కలిసి బీమా పాలసీలపై జీఎస్టీ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ విజ్ఞప్తులు ఇవ్వడంతోపాటు ఎన్నో ఆందోళనలు చేశామన్నారు. ఐసీఈయూ డివిజన్ జాయింట్ సెక్రెటరీ పెరుమాళ్ళ బాలస్వామి మాట్లాడుతూ ఎల్ఐసీలో క్లాస్ 3, క్లాస్ 4 ఉద్యోగ ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి యూనియన్ ఎల్లవేళలా కృషి చేస్తుందని, యూనియన్ చేపట్టే ప్రతి కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఐసిఈయు డివిజన్ కోశాధికారి జావీద్, నల్లగొండ జిల్లా సంయుక్త కార్యదర్శి పెరుమాళ్ళ బాలస్వామి, డివిజన్ నాయకులు గడ్డం నవీన్ దాస్, బి.రాములు యాదవ్, భిక్షపతి, బ్రాంచ్ అధ్యక్ష, కార్యదర్శులు యోగేశ్వర్ రెడ్డి, భీమ్లానాయక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బ్రాంచ్ ఐసిఈయు నూతన కార్య వర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. అధ్యక్షులుగా యం. భీమ్లా నాయక్, కార్యదర్శిగా ఏ.రవీంద్ర ఎన్నికయ్యారు.



## అకాల వర్షానికి దెబ్బ తిన్న వరి పొలాలు

అన్నదాత ఆక్రందన...
ఆదుకోవాలని కోరుతున్న రైతాంగం



**మిర్యాలగూడ. అక్టోబర్ 22 ప్రభాతవార్త** అకాల వర్షానికి మిర్యాలగూడ మండల పరిధిలోని నందిపాడు, గోగువారిగూడెం, జప్తి వీరప్ప గూడెం, కాలువ పెల్లి, యాదగిరిపల్లి తదితర గ్రామాలలో వరి పొలాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. కంకి కాసి పొట్ట దశకి చేరిన పైరు కి వర్షం తీవ్ర నష్టం కలిగించింది. ఇరగ కాసిన కంకులు పెద్ద పెద్ద వర్షం చినుకులకు పూర్తిగా నేలకు వరిగి పోయాయి. దెబ్బ తిన్న వరి పొలాలు చూసి అన్నదాతలు ఆక్రందన చెందుతు ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని కోరుతున్నారు. అదేవిధంగా మండలంలోని కురియతండాకు చెందిన ధనావత్ కీమా ఐదు ఎకరాల వరి పొలం పూర్తిగా నేలమట్టం అయింది. సంబంధిత అధికారికి సమాచారం ఇవ్వగా మండల విస్తరణ అధికారి రమేష్ నాయక్ వరి పొలాన్ని పరిశీలించారు. ఈ విషయమై ఉన్నతాధికారులకు తెలియజేస్తానని పేర్కొన్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన రైతును ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.

## మిర్యాలగూడ ఇన్సూరెన్స్ ఉద్యోగుల నూతన కమిటీ ఎన్నిక

మిర్యాలగూడ, అక్టోబర్ 22, ప్రభాతవార్త,



ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఎంప్లాయిస్ యూనియన్ మిర్యాలగూడ బ్రాంచ్ నూతన కార్యవర్గాన్ని మంగళ వారం రాత్రి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఐసిఈయు మిర్యాలగూడ బ్రాంచ్ నూతన అధ్యక్షులుగా యం. భీమ్లా నాయక్, కార్యదర్శిగా అమృతం రవీంద్ర, సహాయ కార్యదర్శులుగా ఏ.యోగేశ్వర్ రెడ్డి, కే.ఊర్మిళ, కోశాధికారిగా సిహెచ్.హరిశంకర్, ఈసీ సభ్యులుగా పి.స్వప్న, ఎం .సుజాత, ఎస్.రోస్లిన్, వై .పద్మజ, డివిజన్ కమిటీ సభ్యులుగా పెరుమాళ్ళ బాలస్వామి(డివిజన్ జాయింట్ సెక్రెటరీ), ఉమెన్ సబ్ కమిటీ మెంబర్ గా ఎం.పద్మ తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన సదస్సు

భువనగిరి రూరల్ అక్టోబర్ 22. ప్రభాతవార్త :

పట్టణ కేంద్రంలోని జీనియస్ పాఠశాలకు చెందిన ఎనిమిదో తరగతి విద్యార్థులు బుధవారం భువనగిరి ఫైర్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్శనలో ఫైర్ స్టేషన్ ఆఫీసర్ మధుసూదన్ రెడ్డి విద్యార్థులకు అగ్ని ప్రమాదాలు ఎన్ని విధాలుగా సంభవిస్తాయో, వాటిని ఎలా నియంత్రించాలి, అగ్నిప్రమాదాలు రాకుండా తీసుకోవాల్సిన తగు జాగ్రత్తలు, ముఖ్యంగా నీటి ప్రవాహంలో చిక్కుకున్నప్పుడు ఎలా రక్షిస్తారో వివరించారు. ఫైర్ స్టేషన్ సిబ్బంది విజయ్ మల్లికార్జున రావు, సాయికుమార్, ఆసిఫా సుమన్, గోపాల్ లు విద్యార్థులకు అగ్నిప్రమాద సమయంలో రక్షణ చర్యలపై ప్రదర్శనలు ఇచ్చి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జీనియస్ పాఠశాల ప్రిన్సిపల్ బి స్వర్ణలత మాట్లాడుతూ ఇలాంటి ప్రాక్టికల్ కార్యక్రమాలతో విద్యార్థులకు అవగాహన కల్పించడం ద్వారా ప్రమాద సమయంలో తమని రక్షించుకోవడంతో పాటు ఇతరులకు సహాయపడే ధైర్యాన్ని ఇస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల. ఉపాధ్యాయులు ఫాతిమా, ఎ. రాజు, బి. జ్యోతి, పి.ఇ.టి. కొండ్రెడ్డి శ్రీకాంత్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలి

బీబీనగర్, అక్టోబర్ 22 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే బాలికల రెసిడెన్షియల్ పాఠశాల, బిసి వెల్ఫేర్ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల లను బుధవారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ జిల్లా అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ. జయరాజు సూచనల మేరకు సంస్థ కార్యదర్శి వి. మాధవి లత సందర్శించారు. సందర్భంగా విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు కనిపిస్తున్న వసతులపై అడిగి తెలుసుకున్నారు.

## రైతులను ఆదుకోవాలంటూ సిపిఐ ధర్నా



గరిడేపల్లి, అక్టోబర్ 22, (ప్రభాతవార్త) : అకాల వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు కోరారు. మండల కేంద్రమైన గరిడేపల్లి తహసిల్దార్ కార్యాలయం ఎదుట బుధవారం సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ప్రస్తుతం మండలంలో కురుస్తున్న అకాల వర్షాలతో పంటలు దెబ్బతింటున్నాయని తెలిపారు. పంట చేతికి వచ్చే సమయంలో పడుతున్న ఈ అకాల వర్షాల కారణంగా వరి పొలాల మొత్తం పడిపోయి రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మండలంలోని ఇప్పటికే అనేక గ్రామాల్లో అకాల వర్షాలతో వంటలు నెలకొరిగాయని తెలిపారు. ప్రభుత్వం వెంటనే అధికారులతో సర్వే చేయించి నష్టపోయిన రైతులకు ఎకరానికి 50,000 చొప్పున ఆర్థిక సాయం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆరుగాలం రైతులు కష్టపడి చెమటోడ్చి పంటలు వేయగా అకాల వర్షాలతో నష్టపోతున్నారని తెలిపారు. పెట్టుబడులకు డబ్బులు లేక వడ్డీలకు అప్పులు తెచ్చుకొని పెట్టుబడులు పెట్టి పంటలు వేయగా మరో 20 రోజుల్లో పంట చేతికి వచ్చే తరుణంలో అనుకోకుండా కురుస్తున్న వర్షాలు రైతుల పాలిట శాపంగా మారాయని తెలిపారు. అకాల వర్షానికి తోడు గాలి విపరీతంగా వస్తుండడంతో పంట మొత్తం నేలపై పడుతుందని దీంతో రైతులు దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారని కనీసం పెట్టిన పెట్టుబడులు కూడా చేతికి రావని బాధలో రైతులు ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన అధికారులతో సర్వే చేయించి నష్టపోయిన పంటల వివరాలను సేకరించి నష్టపోయిన రైతులను కోవాలని ఆయన కోరారు. అనంతరం తహసిల్దార్ బండ కవితకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య, రైతు సంఘం నాయకులు నరసింహారావు, కృష్ణ, ఎడ్ల అంజన్ రెడ్డి, ప్రధాని సైదులు తదితరులు పాల్గొన్నారు.

## శివాలయంలో కార్తీక మాసం పూజలు ప్రారంభం

గరిడేపల్లి, అక్టోబర్ 22, (ప్రభాతవార్త) :



కార్తీక మాసాన్ని పురస్కరించుకొని కీతవారిగూడెం గ్రామంలోని శ్రీ పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయంలో భక్తి శ్రద్ధలతో పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. బుధవారం మొదటి రోజు సందర్భంగా సుప్రభాత సేవ, మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, బిల్వార్చన, సహస్రనామార్చన, అమ్మవారికి కుంకుమపూజ, నిరాజనం, మంత్రపుష్పాలతో విశేష సేవలు నిర్వహించారు. సాయంత్రం కమిటీ ఆధ్వర్యంలో ఆకాశ దీపం ప్రజ్వలన కార్యక్రమంఘనంగా నిర్వహించారు. కార్తీక మాసంలో ప్రతి రోజు ఆలయంలో రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన తో పాటు విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు దేవాలయ కమిటీ అధ్యక్షులు తెలిపారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు జుట్టుకొండ చంద్రయ్య, సభ్యులు బాల్దూరి అంజయ్య, సూరయ్య, మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా నరసింహుని నిత్య కళ్యాణం.

మఠంపల్లి. అక్టోబర్ 22 (ప్రభాతవార్త): ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి చెంచు లక్ష్మి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు . స్వామివారి కళ్యాణాన్ని



తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభాచార్యులు, రామాచార్యులు, లక్ష్మీ నరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మెగా జాబ్ మేళానుసద్వినియోగం చేసుకోవాలి

మేళ్ళచెర్వు అక్టోబర్ 22(ప్రభాత వార్త) స్థానిక మండల విద్యా కార్యాలయంలో బుధవారం జరిగిన సమావేశంలో మండల విధ్యాధికారి కాకుమాను వెంకటరెడ్డి మాట్లాడుతూ ఇరిగేషన్ కమాండ్ ఏరియా డెవలప్మెంట్, ఆహార మరియు సివిల్ సప్లయిస్ శాఖామాత్యులు నలమాద ఉత్తమ్కుమార్రెడ్డి సారధ్యంలో నిరుద్యోగ యువతి, యువకులకు ఉద్యోగ అవకాశములను కల్పించేందుకు మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని ఈ నెల 25వ తేది హుజూర్నగర్ పెర్ల్ ఇన్ఫినిటీ ఇంటర్నేషనల్ స్కూల్లో ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో గల నిరుద్యోగ యువతి, యువకులంతా పాల్గొని ఈ చక్కని అవకాశమును సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## నేరేడుచర్ల శివాలయంలో కార్తీక మాస పూజలు

నేరేడుచర్ల అక్టోబర్ 22 (ప్రభాతవార్త)



నేరేడుచర్ల లోని శ్రీ అన్నపూర్ణ విశ్వేశ్వర ఆలయంలో బుధవారం అత్యంత భక్తిశ్రద్ధలతో కార్తీకమాస ప్రారంభ పూజలు చేశారు, ఆలయ పూజారి ఉగ్రదండి శివప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక అభిషేకాలు చేసి పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరించారు, నేటి నుండి నవంబర్ 22 వరకు కార్తీక మాసం సందర్భంగా ప్రతినిత్యం ఉదయం 6 గంటలకు రుద్రాభిషేకాలు, నవంబర్ 10న కోటి దీపోత్స వ కార్యక్రమానికి నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ రాచకొండ రామకోటేశ్వరరావు తెలిపారు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి శ్రీ అన్నపూర్ణ విశ్వేశ్వరుడి కృపకు పాత్రులు కాగలరని కోరారు

## వెంకట రమణ మృతి బాధాకరం.



.హుజూర్ నగర్ రూరల్ , అక్టోబర్ 22 , (ప్రభాతవార్త) :మండలంలోని వేపల సింగారం గ్రామానికి చెందిన చడపంగు వెంకటరమణ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది . గ్రామంలో బుధవారం నిర్వహించిన సంతాప కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రటరీ గెల్లి రవి, వేపలసింగారం గ్రామ తాజా మాజీ సర్పంచ్ అన్నెం శిరీష కొండా రెడ్డి లు ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు .అనంతరం ఆమె కుటుంబ సభ్యులని పరామర్శించారు. వెంకట రమణ మృతి బాధాకరమని ,సంతాపం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో నంది రెడ్డి సైదిరెడ్డి ,సాముల హరిలీల, బ్రాహ్మరెడ్డి,ఉదయ్ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు .

## సహకార సంఘాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

గరిడేపల్లి, అక్టోబర్ 22, (ప్రభాతవార్త) :



సహకార సంఘాలను రైతాంగం సద్వినియోగం చేసుకోవాలని సర్వారం పీఏసీఎస్ చైర్మన్ పెండెం ముత్యాలు గౌడ్ కోరారు. గరిడేపల్లి లో ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడుతూ రైతుల అభివృద్ధి ధ్యేయంగా సహకార సంఘాలు పనిచేస్తున్నట్లు తెలిపారు. డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సర్వారం సహకార సంఘానికి స్వల్ప దీర్ఘకాలిక రుణాలను అందించేందుకు నిధులు మంజూరు చేయాలని కోరగా డిసిసిబి చైర్మన్ సానుకూలంగా స్పందించి హామీ ఇచ్చినట్లు తెలిపారు. సహకార సంఘం పరిధిలోని రైతులు స్వల్ప , దీర్ఘకాలిక రుణాలను సకాలంలో చెల్లించి సంఘ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. ఈ సందర్భంగా డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి గారిని సన్మానించినట్లు తెలిపారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మూల గుండ్ల సీతారామరెడ్డి, ఆరే కృష్ణారెడ్డి, యోహాన్ తదితరులు పాల్గొన్నారు.




## రక్తదానంతో ప్రాణదాతలుగా మారండి

హుజూర్ నగర్ టౌన్, అక్టోబర్ 22, (ప్రభాతవార్త) :



ప్రతి ఒక్కరూ ఆపదలో ఉన్న వారికి రక్తదానం చేయడం ద్వారా ప్రాణదాతలుగా మారవచ్చని జన చైతన్య ట్రస్ట్ అధ్యక్షుడు పారా సాయి అన్నారు. బుధవారం సింధు హస్పటల్ లో సత్తె మ్మ అనే మహిళ కి సర్జరీ నిమి త్తం రెండు యూనిట్ల ఓ పాజిటివ్ రక్తం అవసరం కాగా కుటుంబ సభ్యులు జనచైతన్య ట్రస్ట్ సభ్యులకి తెలియచేయడం తో స్పందిం చి ఓ పాజిటివ్ బ్లడ్ డోనర్ కోడి మెల లక్ష్మయ్య సంప్రదించి పేషెంట్ కు ఒక యూనిట్ రక్తం అందించి రక్తదానం అందించారు సాయి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల తో గాయపడిన బాధితులకు, వివిధ రకాల శస్త్ర చికిత్సలు చేయించుకునే వారికీ ట్రస్టు ద్వారా ఉచితంగా రక్తదానం అందిస్తు న్నట్లు తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో రక్తదానం అందించడానికి స్వచ్ఛందం గా ప్రతి ఒక్క రూ ముందుకు రావాలన్నారు. 11వ సారి రక్తదా నం చేసిన కోడిమెల లక్ష్మయ్య ని పేషెంట్ కుటుంబ, ట్రస్ట్ సభ్యులు ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో జనచైతన్య ట్రస్ట్ స భ్యులు పారా సాయి, పిల్లి శివ శంకర్, దగ్గుపాటి రమేష్,నవీన్, కాశి విశ్వనాధ్, కె సాయి, జయంత్ వున్నారు.

## ఘనంగా కార్తీక మాసోత్సవాలు ప్రారంభం

మేళ్ళచెర్వు అక్టోబర్ 22 (ప్రభాత వా



స్థానిక శ్రీ ఇష్ట కామేశ్వరి సమేత శ్రీ స్వయంభు శంభులింగేశ్వర స్వామి వారి ఆలయములో గోదా భూనీల సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయములో శ్రీ నగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీ దేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయములో ప్రియా నగర్ లో వేంచేసియున్న శ్రీ కోదండరామాలయములో బుధవారం కార్తీక మాసోత్స వ కార్యక్రమాలు శాస్త్రోక్తంగా అత్యంత ఘనంగా ప్రారంభమయ్యాయి. కార్తీక అభిషేకములు దీపా ప్రార్ధనలు, ఆకాశ దీపోత్స వ కార్యక్రమాలు అనేక అర్చనలు, ఆరాధనలు, మంగళహారతులు, దైవనామ స్మరణ భజనలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో నాగెళ్ల శంభిరెడ్డి, చాగం రెడ్డి శంభిరెడ్డి, కొంకపాక రాధకృష్ణ మూర్తి శర్మ, శివ విష్ణు వర్ధన శర్మ, శివ ధనుంజయ శర్మ, యాతవాకిళ్ళ భాను కిరణ్ శర్మ, సుదర్శనం ప్రసాద చార్యులు, మోహన కృష్ణమా చార్యులు, నల్లాన్ చక్రవర్తులు వెంకట ప్రసాద చార్యులు, చెట్లూరి వాసు దేవ చార్యులు, భట్టర్ శేషు, స్వర్ణయాజీ వెంకటనారాయణ, వామదేవ శివాచార్య, మారేపల్లి పవన్ కుమారా చార్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## మెగా జాబ్ మేళా పోస్టర్లు ఆవిష్కరణ

మేళ్ళచెర్వు అక్టోబర్ 22 (ప్రభాత వార్త) స్థానిక తహశీల్దారు కార్యాలయంలో మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి సారధ్యంలో నిరుద్యోగ యువతి, యువకులకు ఉద్యోగ అవకాశములనుకల్పించేందుకు ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళా కార్యక్రమాల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ నెల 25వ తేది హుజూర్ నగర్ పెర్ల్ ఇన్ఫినిటీ ఇంటర్నేషనల్ స్కూల్లో మేళా కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మండలంలోని అన్ని గ్రామాలలోగల నిరుద్యోగ యువతి, యువకులంతా పాల్గొని సద్వినియోగంచేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నూకల రాజేందర్ రెడ్డి,యం.పి.డివో. ఖాజా అజ్గర్ అలీ, రామిడి జానకి రామిరెడ్డి, లూనావత్ శ్రీధర్ నాయక్, షేక్ బాబా,హసావత్ సుశీల, ఖాశయ్య, మహ్మద్ అబ్దుల్ సుభానీ, గోపిశెట్టి చంద్రకళ, షేక్ ఇమామ్ అతీఫ్,షేక్ అబ్దుల్ రహిమాన్ తో పాటు అన్ని గ్రామాల కార్యదర్శులు, కార్యలయాల సిబ్బంది పాల్గొన్నారు.

## గిరిప్రదక్షిణ చేసిన ప్రభుత్వ విప్ కలెక్టర్

**యాదగిరిగుట్ట,అక్టోబర్ 22,ప్రభాతవార్త:**



ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య భార్య బీర్ల ఫౌండేషన్ చైర్మన్ అనిత దంపతులు,జిల్లా కలెక్టర్ హనుమంతరావు,పలువురు ప్రముఖులు బుధవారం యాదగిరిగుట్టలో గిరిప్రదక్షిణ చేశారు.శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి జన్మనక్షత్రం స్వాతి సందర్భంగా వేకువజామున గాలిగోపురం వద్ద నుండి సంప్రదాయ దుస్తులతో భక్తజనం వెంట నడువగా శ్రీ స్వామివారి నామ జపంచేస్తూ పాల్గొన్నారు.అనంతరం కొండపైన శ్రీస్వామి అమ్మవారి ని



దర్శించుకున్నారు.ఆలయ అధికారులు అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికినానంతరం వేద ఆశీర్వచనం మండపంలో ప్రభుత్వ విప్ దంపతులు,కలెక్టర్,తుర్కెంజాల్ రాష్ట్రనాయకులు శివకుమార్,ఇతర అధికారులు నాయకులు పాల్గొనగా వేదఆశీర్వచనం చేసి ప్రసాదం అందజేశారు.

## 26న ప్రభుత్వ కార్యాలయాల నూతన భవనాలకు శంకుస్థాపన

### ఆర్డీవో కృష్ణారెడ్డి

**మోటకొండూర్, అక్టోబర్ 22, ప్రభాతవార్త:**

మోటకొండూర్ మండల కేంద్రంలోని నూతన ప్రభుత్వ కార్యాలయాలకు కేటాయించిన స్థలం బుధవారం ఆర్డీఓ కృష్ణారెడ్డి, తో కలిసి ఎంపీ డీవో ఇందిర,తాసిల్దార్ నాగదివ్య లు పరిశీలించారు.గత తొమ్మిది సంవత్సరాలుగా మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు లేక ఎస్సీ బాలుర హాస్టల్లో తహసిల్దార్ కార్యాలయం, ప్రాథమిక పాఠశాలలో మండల ప్రజా పరిషత్ కార్యాలయం కొనసాగుతుండడం వల్ల విద్యార్థులకు అసౌకర్యంగా ఉందనే ఉద్దేశంతో స్థానిక రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల నేతృత్వంలో మూడు కోట్ల రూపాయలు మంజూరు చేయించారు.ఈ నెల 26న 305 సర్వే నెంబర్లు ఒక ఎకరం భూమి మండల ప్రజా పరిషత్ కార్యాలయానికి,



950 సర్వే నెంబర్ లో గల 20 గుంటల భూమి సబ్ రిజిస్టర్ తహసిల్దార్ కార్యాలయాలకు రోడ్లుభవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఐలయ్య,కలెక్టర్ హనుమంతరావు చేతులమీదుగా శంకుస్థాపనలు చేయనున్నట్లు ఆర్డీఓ కృష్ణారెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ ఆసిఫ్, డిఈ శ్రీను,ఏఈ కరుణాకర్, మదర్ గౌడ్,కొంత మోహన్‌రెడ్డి,గంగపురం మల్లేష్,సర్వేయర్లు సిబ్బందితదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ సుదర్శన,భూవరాహ,లక్ష్మీనరసింహ యాగంమహోత్సవం

### స్వామి వారి కళ్యాణ మహోత్సవం

**రాజాపేట,అక్టోబర్ 22,ప్రభాతవార్త:**

రాజాపేట మండల కేంద్రానికి చెందిన ఎస్వీ గ్రూప్స్ బిల్డర్స్ డెవలపర్స్ ఎండి పుల్లూరు ఉపేందర్,సూర్యకళ దంపతులు బుధవారం నిర్వహించిన శ్రీ సుదర్శన, భువరాహ,లక్ష్మీనరసింహ యాగం శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి కళ్యాణమహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. ఘట్కేసర్ సమీపంలోని యాంనాంపేటలోని ఎస్.వి.గరుడ అపార్ట్మెంట్లో ఉదయం నుంచి సాయంత్రం వరకు పూజాకార్యక్రమాలు స్వాతి రోజు విశేషంగా జరిగాయి.విశ్వక్సేన ఆరాధన,కంకణ ధారణ స్వస్తివాచనం, నవ గ్రహ మంటపారాధన,సుదర్శనవారాహ శ్రీనరసింహ శ్రీయంత్రం ఆరాధన , నక్షత్ర కలశారాధన,ఆదిలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీ నరసింహస్వామి తిరుమంజనం పంచామృతాభిషేకాలు,మలాపకర్ష కన్నప మహోత్సవం, విశ్వక్సేన, నవగ్రహ,దీపాలక హోమం,సుదర్శన,మహాలక్ష్మి భూవరహ, నరసింహ, శత్రుంజయ,మృత్యుంజయ,అరుణ విమోచన మహాయాగం, చెంచులక్ష్మి, ఆదిలక్ష్మి సమేత శ్రీ నృసింహస్వామి వారి దివ్య కళ్యాణోత్సవం, మా నివేదన,మహారాధన, మంత్రపుష్పం నీరాజనం చతుర్వేది స్వస్తి వేద ఆశీర్వచనం,తీర్థప్రసాద వితరణ సామూహిక భోజన తాంబూలాల నిర్వహణ



కార్యక్రమాలు జరిగాయి.పుల్లూరు ఉపేందర్ సూర్య కళ చరణ్ శ్రీజ కుటుంబ సభ్యులు కార్యక్రమాన్ని నిర్వహించగా,శ్రీ స్వామి వారి జన్మ నక్షత్రం స్వాతి రోజు 108 వరుస కళ్యాణోత్సవాల నిర్వాణ కార్యక్రమంలో భాగంగా 47వ కళ్యాణోత్సవం నిర్వహించినట్లు శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఉపాసకులు సోమిశెట్టి నాగరాజుస్వామి తెలిపారు.కార్యక్రమం నిర్వహణ సందర్భంగా ప్రాంతమంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.కార్యక్రమానికి విచ్చేసిన భక్తజనులు జన్మధన్యంగా భావించారు.రాజాపేటకు చెందిన పలువురు నాయకులుయువకులు వ్యాపారస్తులు పుల్లూరు ఉపేందర్ ను సత్కరించారు.

## శ్రీ స్వామివారికి స్వాతి జన్మ నక్షత్రం వేడుకలు

**యాదగిరిగుట్ట,అక్టోబర్ 22,ప్రభాతవార్త:**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి జన్మ నక్షత్రం స్వాతి వేడుకలు బుధవారం అత్యంత భక్తిశ్రద్ధలతో సాంప్రదాయంగా ఘనంగా జరిగాయి.భక్తజనం గిరిప్రదక్షిణ నిర్వహించి మెట్లమార్గాన కొండపైకి చేరుకొని శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు.ఆలయ ఈవో రవినాయక్ ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు కాండూరి వెంకటాచార్యులు ఇతర అర్చక బృందం మూల వరులకు 108 కలశములతో అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు ఆశీర్వచనం చేశారు. స్వామి వారి జన్మ నక్షత్రం స్వాతి కాగా ఆలయాన్ని పచ్చని తోరణాలు పూలమాలలు విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు.ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అనిత దంపతులు,జిల్లా కలెక్టర్



హనుమంతరావు,తుర్క ఎంజాల్ నాయకులు శివకుమార్,ఆలయ అధికారులు అర్చకులు ఆలయ ఉద్యోగులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## యువకుడి ఆత్మహత్య

**రాజాపేట, అక్టోబర్ 22,ప్రభాతవార్త:**

యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రాజాపేట మండలం కొండ్రెడ్డిచెర్వు గ్రామానికి చెందిన కర్రె మహేష్ (22) మంగళవారం రాత్రి చీరతో గదిలో ఉరేసుకొని చనిపోయాడు. మృతుని తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మహేష్ మృతితో




గ్రామంలో విషాదఛాయలుముకున్నాయి. మహేష్ భౌతికకాయాన్ని సొంత ఊరికి తరలిస్తుండగా మార్గం గుండా రాజాపేట మండల కేంద్రంలో భౌతిక కాయంతో మృతుని స్నేహితులు ప్రదర్శనగా వెళ్లడం అందరిని కలిచివేసింది.

# యాదగిరి గుట్ట వార్త

## విద్యాశాఖ డైరెక్టర్ చే ప్రశంసలందుకున్న వారికి సత్కారం

**రాజాపేట, అక్టోబర్ 22,ప్రభాతవార్త:**



రాజాపేట మండల కేంద్రానికి చెందిన ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు తడక రాజు,ఉపాధ్యాయులు ప్రభాకర్ లు విద్యాశాఖ డైరెక్టర్ చే ప్రశంసలందుకోగా బుధవారం వారిని పలువురు సత్కరించి అభినందించారు. పాఠశాలలో పోషక విలువలు పెంచే ఆర్గానిక్ కిచెన్ గార్డెన్ అభివృద్ధి చేసినందుకు పాఠశాల విద్యాడైరెక్టర్ నవీన్ నికోలస్ చేతుల మీదుగా రాజపేట ఉన్నతపాఠశాల ఉపాధ్యాయులు జక్కుల ప్రభాకర్, ప్రధానోపాధ్యాయులు తడక రాజుతో కలిసి ప్రశంసా పత్రము సత్కారము పొందగా మాజీ ఎంఈఓ బల్ల దామోదర్, మాజీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బూర్గు మహేందర్ రెడ్డి, ఇప్ప సంజీవులు సత్కరించిన వారిలో ఉన్నారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్తో సెలూన్ షాపు దగ్ధం



**ఆలేరు, అక్టోబర్ 22,ప్రభాతవార్త:** ఆలేరు పట్టణంలోని వేణు కాంప్లెక్స్ పైన విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ కావడంతో సెలూన్ షాపు పూర్తిగా దగ్ధమైంది.గుండ్లగూడెం గ్రామానికి చెందిన బొప్పాపురం కిష్టయ్య జీవనోపాధి కోసం వేణు కాంప్లెక్స్ పైన షట్టర్ కిరాయికి తీసుకొని కటింగ్ గద్దం చేసుకునేవాడు.బుధవారం రాత్రి సమయంలో షాప్ లో మంటలు వస్తున్న సందర్భంగా గమనించిన పోలీసులు అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇవ్వడంతో వెంటనే వచ్చి మంటలు ఆరిపారు.అప్పటికే షాపు మొత్తం దగ్ధమైంది.10 లక్షల రూపాయలు నష్టం జరిగిందని బాధితులు చెబుతున్నాడు.కాంగ్రెస్‌పార్టీ పట్టణ అధ్యక్షులు ఎంఏ ఏజాజ్ బాధిత కుటుంబాను పరిమర్శించి ప్రభుత్వ నుండి నష్టపరిహారం చెల్లిస్తామని హామీ ఇచ్చారు.నష్టపోయిన కుటుంబం అధైర్య పడుద్దని భరోసా చెప్పారు.

## దేవస్థానం ఆదాయానికి గండి కొడుతున్న అధికారులు

– 18వ నెంబర్ షాపు టెండర్ లో గోల్‌మాల్

– రీ టెండర్ కై పట్టణ కాంగ్రెస్ నేత గుండు నరసింహ గౌడ్ డిమాండ్

**యాదగిరిగుట్ట,అక్టోబర్22:ప్రభాతవార్త:** శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ దేవస్థానం ఆదాయానికి గండి కొడుతున్నారని పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు నరసింహ గౌడ్ ఆందోళన వ్యక్తం చేశారు.కొండ దిగువన జిల్లా పరిషత్ హై స్కూల్ వద్ద గల దేవస్థానం షాపింగ్ కాంప్లెక్స్ లో 18వ నెంబరు షాపుకు గత సంవత్సరం 3,20,000.కిరాయి ఉండగా...ఈ సంవత్సరం కేవలం 2,88,000.లకే ఇచ్చారని ఆయన తెలిపారు.టెండర్లు పాడిన సమయంలో గత కిరాయి కంటే ఎక్కువ పాడిన వారికే షాపు ఇవ్వడం జరుగుతుందని కానీ ఈ షాపు విషయంలో ఏం జరిగిందో దేవస్థానం వారికే తెలియాలని ఆయన అన్నారు. నచ్చినవారికి తమ ఇష్టానుసారంగా కిరాయితో షాపులు కేటాయించే పద్ధతికి స్వస్తి పలకాలని..సంబంధిత షాప్ టెండర్ను రద్దు చేయాలనిదేవస్థానం ఆదాయం పెరిగేలా తిరిగి రీటెండర్ నిర్వహించాలని గుండు నరసింహ గౌడ్ డిమాండ్ చేశారు. దేవస్థానం స్థానిక అధికారులు దీనిపై స్పందించాలని ఆయన కోరారు. స్పందించని పక్షంలో దేవాదాయ శాఖ కమిషనర్ కు అధికారుల వైఖరిపై ఫిర్యాదు చేస్తామని ఆయన హెచ్చరించారు.

## మెగా జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోండి. తహసీల్దార్

తిరుమలగిరి అక్టోబర్ 22 ప్రభాతవార్త

ఈ నెల 25 న హుజుర్నగర్ లో జరిగే జాబ్ మేళా ను వినియోగించు కోవాలని తిరుమలగిరి తహసీల్దార్ బాశెట్టి హరిప్రసాద్ కోరారు బుధవారం తహసీల్దార్ కార్యాలయం లో యువ నిరుద్యోగులకు అవగాహన సదస్సు



నిర్వహించారు ఈ సందర్బంగా తహసీల్దార్ మాట్లాడుతూ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి హుజుర్నగర్ లో సింగరేణి కాలరీస్ లిమిటెడ్ మరియు తెలంగాణా డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్సఛంజ్ సహకారంతో 150 ప్రైవేట్ సంస్థ ల తో 20005000 మందికి ఉద్యోగఅవకాశం కల్పిస్తున్నట్లు తెల్పినరు, పదవ తరగతి పాస్, ఇంటర్, ఐటిఐ, డిప్లొమా, డిగ్రీ, ఎంబీఏ, బీటెక్ పీజీ ఫార్మసీ చదివిన వారు, 1840 సంవత్సరాల వారు అర్హులు అని తెలిపినారు 25 అక్టోబర్ రోజున పెరల్ ఇన్ఫినిటీ ఇంటర్నేషనల్ స్కూల్ హుజుర్నగర్ లో హాజరు కావాలని కోరారు, ఈ కార్యక్రమం లో డీటీ జాన్ మహమ్మద్, ఆర్ ఐ లు జార్జి రెడ్డి, సుజిత్ రెడ్డి లు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ గా సంజు కుమార్

తిరుమలగిరి అక్టోబర్ 22 ప్రభాతవార్త

నేషనల్ సర్వీస్ స్కీమ్ ప్రోగ్రామ్ ఆఫీసర్ గా ఎస్.కె చాంద్ బాధ్యతలు స్వీకరణ.మహాత్మా గాంది యూనివర్సిటీ ప్రొఫెసర్ అండ్ ఎన్ఎస్ఎస్



కోఆర్డినేటర్ మద్దిలేటి పసుపుల చేతుల మీదుగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ గా బాధ్యతలు తీసుకున్నట్టు మోడల్ ప్రిన్సిపాల్ పెద్దకోల సంజీవ్ కుమార్ తెలిపారు.విద్యార్థులు సమాజంలో వివిధ రంగాల్లో తనదైన విధానంలో సామాజిక సేవ అలవర్చుకోవడానికి ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడుతుందని ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎస్.కె చాంద్ తెలిపారు.ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్యులు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

## తొండ గ్రామ రజక కమిటీ ఎన్నిక

తిరుమలగిరి అక్టోబర్ 22 ప్రభాతవార్త

తిరుమలగిరి మండలంలోని తొండ గ్రామంలో రజకులు కమిటీని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ కమిటీని ఏకగ్రీవంగా బుధవారం నాడు నిర్వహించారు దీనికి గౌరవ అధ్యక్షులుగా ఒడపల్లి యాదయ్య,గౌరవ సలహాదారుగా ఒడపల్లి వెంకన్న, పోరెల రామకృష్ణ అధ్యక్షులు గా ఒడపల్లి నరేష్, ఉపాధ్యక్షులుగా పోరెల్ల బుచ్చయ్య, వద్లకొండ కృష్ణ, ఒడపల్లి



ఎల్లయ్య, ఒడపల్లి శ్రీను,ప్రధాన కార్యదర్శిగా ఒడపల్లి రాజు, సహాయ కార్యదర్శిగా పోరెల్ల ప్రవీణ్, ఒడపల్లి అశోక్, ఒడపల్లి వెంకన్న, తండ్రి పళ్ళ సోమయ్య, ఒడపల్లి సందీప్, పోరెల్ల వేణు, కోశాధికారిగా పోరెల్ల లక్ష్మయ్య, ప్రచార కార్యదర్శిగా ఒడపల్లి గణేష్, కార్యవర్గ సభ్యులుగా ఒడపల్లి సోమనర్సయ్య, పోరెల వెంకన్న, ఒడపెల్లి సమ్మయ్య, ఒడపల్లి మహేష్, ఒడపెల్లి రాము, పొరల మహేందర్, పోరెల్ల శ్రీను, పోరెళ్ల వంశీ,ఒడపల్లి మహేష్, పోరెల్ల కిరణ్, పోరెల్ల సోమేష్, జిల్లా పెల్లి ప్రసాద్, పులిమామిడి మహేహేష్, చెరుకు బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## స్కావెంజర్ పోస్టుకు దరఖాస్తుల స్వీకరణ

తిరుమలగిరి అక్టోబర్ 22 ప్రభాతవార్త

తిరుమలగిరి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో స్కావెంజర్ మహిళా పోస్టుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు మండల విద్యాధికారి ఇట్ట మల్ల శాంతయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు దరఖాస్తుకు ఈనెల 23 నుండి 25 వ తేదీలోపు మండల విద్యా వనరుల కేంద్రం తిరుమలగిరిలో దరఖాస్తులను అందజేయాలని కోరారు. ఇట్టి స్కావెంజర్ పోస్టుకు ఏడవ తరగతి ఉత్తీర్ణులై ఉండి వయస్సు 25 సంవత్సరముల నుండి 50 ఏళ్లలోపు ఉండాలని తెలిపారు.

## ఆర్థిక సహాయం అందజేత..

నూతనకల్.. అక్టోబర్ 22 ప్రభాతవార్త..

మండల పరిధిలోని యడవల్లి గ్రామానికి చెందిన పబ్బతి తిరుమలయ్య ఇటీవల మృతి చెందగా వారి కుటుంబానికి తుంగతుర్తి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ ఆదేశానుసారం తుంగతుర్తి వ్యవసాయ



మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గాజుల తిరుమలరావు ఆధ్వర్యంలో బుధవారం మృతిని కుటుంబ సభ్యులను పరామర్శించి,తమ ప్రగాఢ సాను భూతిని తెలియజేసి ఒక క్వింటా బియ్యం ఆర్థిక సహాయంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ కొచ్చర్ల బాబు,మాజీ రైతు సమితి కోఆర్డినేటర్ తూముల వెంకటేశ్వరరావు, మాజీ వార్డు మెంబర్లు గాజుల ఉపేందర్,బయ్యా లింగయ్య యాదవ్,మాజీ విద్యా కమిటీ చైర్మన్ కొరివి సైదులు,బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బొడ్డు వెంకన్న,ప్రధాన కార్యదర్శి సంద జ్యోతి,సీనియర్ నాయకులు నేతి కృష్ణయ్య, కొరివి నరసింహ, మల్లె పోయిన ప్రవీణ్, గాజుల సుదర్శన్,మన్నెం ధర్మయ్య, బయ్య బుచ్చయ్య,దుండిగల వెంకన్న,భయ్య ముత్తయ్య, గాజుల అమృతయ్య,నల్ల వీరయ్య,నక్క వెంకన్న,భయ్యా లింగయ్య,వనం గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## కిషోర్ ఖబర్దార్. నియోజకవర్గంలో తిరుగవు.

### కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు.

తిరుమలగిరి అక్టోబర్ 22 ప్రభాతవార్త

రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి పై మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ చేసిన వ్యాఖ్యలను తుంగతుర్తి కాంగ్రెస్ పార్టీ తరఫున తీవ్రంగా ఖండిస్తున్నామని వారన్నారు కిషోర్ నీ భాష మార్చుకోవాలని లేదంటే తుంగతుర్తి నియోజకవర్గం లో తిరగలేవని కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు వై నరేష్ నాగం సుధాకర్ రెడ్డి దొంగరి గోవర్ధన్ అన్నారు మాజీ మంత్రి హరీష్ రావు పై కల్వకుంట్ల కవిత కాలేశ్వరంపై అవినీతి జరిగిందని అవినీతిక పాల్పడ్డారని ఆరోపిస్తే అప్పుడు ఎందుకు ప్రశ్నించలేదని డిమాండ్ వారు చేశారు. ఉద్యమం పేరుతో తక్కువ మెజార్టీతో గెలిచి తుంగతుర్తి నియోజకవర్గం 10 సంవత్సరాలలో దోపిడీకి గురైందన్నారు ఇసుక



భూదందా అనేక అక్రమాలకు పాల్పడ్డ నువ్వు మా నాయకుల గురించి మాట్లాడే అర్హత లేదని వారు అన్నారు. 10 సంవత్సరాల్లో ఎంతో కష్టపడి ఉన్నత పదవులు చేస్తున్న ముఖ్యమంత్రి మంత్రులు ఎమ్మెల్యేలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే నియోజకవర్గంలో తిరగనివ్వమని హెచ్చరించారు కాంగ్రెస్ పార్టీ 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు ఇస్తామని కట్టుబడి ఉన్న పార్టీ అని అందులో భాగంగానే జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఎన్నికల్లో యాదవ వర్గానికి బీసీ చెందిన వ్యక్తికి టికెట్ ఇచ్చిందని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో గాలివాడంగా గెలిచి నీవు కాంగ్రెస్ నాయకులను విమర్శిస్తావా అని వారన్నారు కిషోర్ ను తుంగతుర్తి నియోజకవర్గ ప్రజలు 52,000 ఓట్లతో ఓడించిన బుద్ధి రాలేదని వారు చెప్పారు. ఇది గుర్తుపెట్టుకోవాలని వారన్నారు దోపిడీలో భూ ఆక్రమణలో డాక్టరేట్ పొందినావని వారు విమర్శించారు అవినీతి జరిగిందని కవిత చెప్పినప్పుడు ఎందుకు ప్రశ్నించలేదని తెలిపా డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి మంత్రులపై ఆరోపణలు చేస్తే తగిన బుద్ధి చెప్తామని అన్నారు. వర్కింగ్ ఈ సమావేశంలో వర్కింగ్ ప్రెసిడెంట్ జమిలాల్ ఎర్ర యాదగిరి ఇందుర్తి వెంకటరెడ్డి నరసింహారెడ్డి కృష్ణ నాయకు చాగంటి రాములు లింగయ్య మల్లయ్య వంశీ అబ్బాస్ భాస్కర్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.




## రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలి..

### తహసిల్దార్ శ్రీనివాసరావు..

నూతనకల్.. అక్టోబర్ 22 ప్రభాత వార్త..

రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని తహసిల్దార్ శ్రీనివాసరావు రైతులకు



సూచించారు.బుధవారం మండల కేంద్రంలోని ఐకెపి,ఎఫ్ పి సి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి మాట్లాడారు.రైతులు ఆరబెట్టిన,తేమ శాతం కలిగిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని,వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో టార్పాలిన్ పట్టాలను సిద్ధంగా ఉంచుకొని ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏపిఎం వెంకట్రెడ్డి, శైలజ,జ్యోతి,రేణుక రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రీ ప్రైమరీ విద్యా బోధన బాధ్యత అంగన్వాడీ టీచర్లకే ఇవ్వాలి.

తుంగతుర్తి . అక్టోబర్ 22. ప్రభాతవా

పాఠశాలలో ఏర్పాటుచేసే ఫ్రీ ప్రైమరీ విద్యా బోధన బాధ్యత అంగన్వాడి టీచర్ల కే అప్పజెప్పాలని కోరుతూ అంగన్వాడి టీచర్లు బుధవారం మండల కేంద్రంలో ఎంఈఓ బోయిని లింగయ్య కు వినతి పత్రం అందజేశారు. ఈ



సందర్భంగా అంగన్వాడీ టీచర్లు మాట్లాడుతూ పీఎం శ్రీ విద్యా పేరుతో ఐదు సంవత్సరాల లోపు పిల్లల్ని విద్యాశాఖకు అప్పగిస్తూ నిర్ణయం చేయడాన్ని తక్షణమే ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని అన్నారు ప్రీ ప్రైమరీ పీఎం శ్రీ విద్యా బోధన అంగన్వాడి కేంద్రాల్లోని నిర్వహించాలని ఆ బాధ్యత అంగన్వాడీ టీచర్లకే ఇవ్వాలని అన్నారు. విద్యా వాలంటీర్లకు ఇచ్చే వేతనాన్ని అంగన్వాడీ టీచర్లకు అదనంగా వేతనం ఇవ్వాలని అన్నారు. మొదటగా తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు స్వరూప ,లక్ష్మీ మ్రబాయి, మంగమ్మ, మాధవి ,శారద ,సరిత, ఉమా, నిర్మల ,వసంత, శోభ ,రామ తార తదితరులు పాల్గొన్నారు .

## మెగా జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోండి.

### తహసీల్దార్ ధారావత్ లాలు నాయక్

పెన్ పహాడ్, అక్టోబర్ 22 (ప్రభాతవార్త )

ఈ నెల 25 న హుజుర్నగర్ లో జరిగే జాబ్ మేళా ను వినియోగించు కోవాలని పెన్ పహాడ్ తహసీల్దార్ ధారావత్ లాలు నాయక్ కోరారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయం లో యువ నిరుద్యోగులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్బంగా తహసీల్దార్ మాట్లాడుతూ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి హుజుర్నగర్ లో సింగరేణి కాలరీస్ లిమిటెడ్ మరియు తెలంగాణా డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్సఛంజ్ సహకారంతో 250 ప్రైవేట్ సంస్థ ల తో 20005000 మందికి ఉద్యోగఅవకాశం కల్పిస్తున్నట్లు తెల్పినరు, పదవ తరగతి పాస్, ఇంటర్, ఐటిఐ, డిప్లొమా, డిగ్రీ, ఎంబీఏ, బీటెక్ పీజీ ఫార్మసీ చదివిన వారు, 1840 సంవత్సరాల వారు అర్హులు అని తెలిపినారు 25 అక్టోబర్ రోజున పెరల్ ఇన్ఫినిటీ ఇంటర్నేషనల్ స్కూల్ హుజుర్నగర్ లో హాజరు కావాలని కోరారు, ఈ కార్యక్రమం లో , ఆర్ ఐ రంజిత్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ రాధ తదితరులు పాల్గొన్నారు.



# ఎంపీడీవోలు సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలి

## జిల్లా ట్రైనీ ఎంపీడీవోల శిక్షణ సమావేశంలో కలెక్టర్ ప్రసంగం





భువనగిరి, అక్టోబర్ 22 ప్రభాతవా

జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ట్రైనీ ఎంపీడీవోల శిక్షణ సమావేశంలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు పాల్గొని, ఎంపీడీవోల బాధ్యతలు, సేవా ధోరణిపై సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వీరారెడ్డి కూడా పాల్గొన్నారు. కలెక్టర్ ఈ సందర్భంగా మాట్లాడుతూసమాజంలో ఎంపీడీవో స్థానం చాలా కీలకమని, ఇది బాధ్యతతో కూడిన ఉద్యోగంఅన్నారు. గ్రామీణ ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలకు పరిష్కారం చూపే మొదటి అధికారి ఎంపీడీవో" అని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీడీవోల పాత్ర అత్యంత ప్రాధాన్యమైందని, ప్రభుత్వం చేపడుతున్న పథకాల అమలులో వారే కేంద్రీయ శక్తిగా ఉన్నారని తెలిపారు. ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన సర్వేలు, ఇందిరమ్మ ఇండ్ల పథకం వంటి ముఖ్య కార్యక్రమాల బాధ్యత ఎంపీడీవోలకే అప్పగించబడిందని చెప్పారు. జిల్లా పరిపాలనలో తహసీల్దార్, ఎంపీడీవోలు రెండు కళ్ళు. తక్కువ, ఎక్కువ అనే తేడా లేదన్నారు. ఇద్దరూ సమానంగా ప్రజా సేవలో భాగస్వాములని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలకు న్యాయం చేయాలనే దృక్పథంతో, పారదర్శకతతో ఎంపీడీవోలు పని చేయాలని సూచించారు. ప్రజలతో పాటు ప్రజా ప్రతినిధులతో సౌహార్ధత, సమన్వయంతో ముందుకు సాగితేనే ఫలప్రద పరిపాలన సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ శోభారాణి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కొండరెడ్ల అభ్యున్నతికి ఐటిడిఏ నిరంతర కృషి





దమ్మపేట, అక్టోబర్ 22 ప్రభాతవార్త:

కొండరెడ్ల అభ్యున్నతికి, మౌలిక వసతుల కల్పనకు ఐటిడిఎ నిరంతరంకృషిచేస్తుందని భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్పేర్కొన్నారు. గవర్నర్ దత్తత గ్రామమైన మండలంలోని పూసుకుంట గ్రామంలోబుధవారం కొండ రెడ్ల గిరిజన కుటుంబాల జీవనోపాధికి చేపట్టవలసిన కార్యాచరణ, మౌలిక వసతులు కల్పించడానికి వివిధ శాఖల అధికారులతో ఆయన ప్రత్యేక సమావేశంనిర్వహించారు. ఈ సందర్భంగా ఐటిడిఎ పిఓ మాట్లాడుతూ మారుమూల ప్రాంత గిరిజనయువత, రైతులు, గ్రామస్తులు గ్రామంలోని సౌకర్యాల కల్పనకు ముందుకు రావడంతోవారి జీవనోపాధికి టెల్లర్ మిషన్లు, టెంట్ హౌస్‌లు, భూమి ఉన్న 14 మందిరైతులకు బోరు మోటార్లు అందజేయడం జరిగిందని, అందులో ముఖ్యంగా ఆయిల్ ఫామ్వేసుకొని అంతర్ పంటలుగా వివిధ రకాల కూరగాయల పంటలు వేసుకుంటే ఆర్థికంగాఅభివృద్ధి చెందవచ్చని అన్నారు. భూమిలేని రైతులు ఇంటి పక్కన ఉన్న పెరడులోఈజీఎస్ ద్వారా పుట్టగొడుగుల పెంపకం, పశువులకు పనికొచ్చే గడ్డి, గేదెలు, మేకలు, గొర్రెల పెంపకం ద్వారా డెరీ ఫార్మ్‌లు ఏర్పాటు చేసుకొనిజీవించవచ్చని అన్నారు. గిరిజనులకు కావలసింది విద్య వైద్యం వ్యవసాయం పరంగాప్రతి ఒక్కరు ముందుకు వచ్చి బాధ్యతగా చేసుకుంటే తప్పనిసరిగా ఆర్థికంగాఅభివృద్ధి చెందవచ్చు అని అన్నారు. మీకు ఏ రంగంలో మక్కువ ఉందో దానికిసంబంధించిన అంశాలు మా దృష్టికి తీసుకొని రావాలని తప్పనిసరిగా మీకువెసులుబాటు కల్పించి అభివృద్ధి దిశగా తీసుకొని పోతామని అన్నారు. అలాగేఇందిరమ్మ ఇండ్లు 25 మందికి శాంక్షన్ అయినందున త్వరలో వాటి నిర్మాణం చేపడతామని తెలిపారు.

తేనెటీగల పెంపకం పై ఆసక్తి ఉన్నవారు ముందుకు వస్తే25 మందికి తప్పనిసరిగా తేనెటీగల యూనిట్లు అందిస్తామని, తేనెటీగల పెంపకంద్వారా కూడా ఉపాధి పొందవచ్చని అన్నారు. వెదురుతో గృహ అవసరాలకు తయారుచేస్తున్న ఇతర కళాఖండాలు తయారు చేసుకొని ఐటీడీఏకు అందిస్తే వాటిఅమ్మకానికి వెసులుబాటు కల్పిస్తామని అన్నారు. గ్రామంలో విద్యుత్ సౌకర్యంపిండి మర, ఇస్తరాకుల తయారీ యూనిట్, నాటు కోళ్ల పెంపకం ఇటుకల తయారీయూనిట్ కావాలని గ్రామస్తులు కోరగా తప్పనిసరిగా అందిస్తానని, కానీ వాటినిసద్వినియోగం చేసుకొని జీవనోపాధి పెంపొందించుకోవాలని అన్నారు. గ్రామంలోని అవసరాలకు ఏమి కావలసి వచ్చిన గ్రామంలో గ్రామ సభ ఏర్పాటు చేసి తీర్మానంచేసుకొని ప్రతిపాదనలు తయారుచేసి తనకు పంపించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలోసహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, రాజారావు, తహశీల్దార్భగవాన్‌రెడ్డి, ఎంపీడీవో రవీందర్ రెడ్డి, డిఇ బాపనయ్య, జేడీఎంహరికృష్ణ, ఉద్యానవన అధికారి కిషోర్, వ్యవసాయ శాఖ అధికారి కేశవరావు, సెరికల్చర్ నరేందర్, హెచ్ ఓ సాయి కృష్ణ, సిడిపిఓ హేమసత్య, ఈజీఎస్ఏపీవో సుదర్శన్‌రావు ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# లంబాడీలకు ఏజెన్సీ హక్కులు ఇవ్వరాదు

## ఆదివాసీ సంఘాల సమావేశంలో నాయకులు



అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 22 ప్రభాతవార్త:

ఏజెన్సీ ప్రాంతంలో లంబాడీలకు ఏజెన్సీ హక్కులు ఇవ్వరాదని, వారిని వెంటనేఎస్టీ జాబితా నుండి తొలగించాలని ఆదివాసి విద్యార్థి ఉద్యోగ మహిళ జనరల్‌సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.

బుధవారం స్థానిక గిరిజన భవనం సోయం గంగులుప్రాంగణంలో జరిగిన నియోజకవర్గ స్థాయి రౌండ్ టేబుల్ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ మాట్లాడుతూ డిమాండ్ చేశారు. అలాగే నియోజకవర్గ వ్యాప్తంగాపెద్ద ఎత్తున ఆదివాసీల మీద దాడులు జరుగుతున్నాయని వాటిని వెంటనే నిలుపుదలచేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలకు శ్రీకారం చుడతామని అన్నారు. జెఎసి వర్కింగ్ ప్రెసిడెంట్ ఊకే రవి అద్యక్షతన జరిగిన ఈ సమావేశంలోఏటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కురసం రామారావు, మహిళ నాయకులు రాలు సరోజిని, వెంకటరమణ, ఆదివాసి ఆదిమ తెగల సంఘం నాయకులు సోయం కన్నరాజు, నాయక్ పోడుసేవా సంఘం నాయకులు తాళ్ల దుర్గయ్య పాల్గొన్నారు.




## అవయవదానంతో చిరంజీవిగా నిలుస్తారు శ్రీహర్ష



నార్కెట్పల్లి ప్రభాతవార్త అక్టోబర్ 22

నార్కెట్పల్లి పట్టణానికి చెందిన నడింపల్లి బలరాములు సత్తయ్య కుమారుడు శ్రీ హర్ష యాదవ్ ప్రమాదవశాత్తు జరిగిన రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందినారు. బుధవారం శ్రీహర్ష మృతదేహానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి కుటుంబ సభ్యులను పరామర్శించారు నార్కట్పల్లి మండల మాజీ జెడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీహర్ష తల్లిదండ్రులు మానవతా దృక్పథంతో ఆయన అవయవాలను దానం చేసి మరో నలుగురి రూపంలో తమ కుమారుడు జీవించేలా చేశారు. ఈ అవయవ దానంతో శ్రీహర్ష చిరంజీవిగా నిలుస్తారని అన్నారు. వారి దాతృత్వం సమాజానికి ఒక ప్రేరణగా నిలుస్తుందని ఆకాంక్షి ంచారు. నివాళులర్పించిన వారిలో మెడబోయిన రాంబాబు, సిలివేరి జ్ఞానేశ్వర్ గిరి, దూదిమెట్ల వెంకటేశ్వర్లు, బద్దుల బిక్షం, లింగాల రమేష్, నడింపల్లి సత్తయ్య తదితరులు ఉన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



నార్కెట్పల్లి ప్రభాతవార్త అక్టోబర్ 22

నార్కట్పల్లి పట్టణానికి చెందిన కొత్త యాదయ్య కుమారుడు కొత్త చంద్రశేఖర్ రోడ్డు ప్రమాదంలో మరణించారు. విషయం తెలుసుకుని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించి తమ ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు నార్కెట్పల్లి మండల మాజీ జెడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్. సంతాపం తెలిపిన వారిలో మేడబోయిన రాంబాబు, ముక్కెర మహేష్, లింగాల రమేష్, దైద రమేష్, ముంత నరసింహ, తెలుసూరి నరసింహ, జనగ నరసింహ, మాదాసు నరసింహ, లింగాల యాదయ్య, తిరుగుడు రవి, బెల్లి లింగయ్య, మట్టపల్లి లక్ష్మయ్య, దూదిమెట్ల వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

## మంజుల రాణి మృతి పట్ల నాయకుల సంతాపం



నార్కెట్పల్లి ప్రభాతవార్త అక్టోబర్ 22

బ్రాహ్మణ వెల్లంల గ్రామానికి చెందిన ప్రముఖ విద్యావేత్త , లోటస్ ల్యాప్ విద్యాసంస్థల చైర్మన్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి సతీమణి మంజుల రాణి గుండెపోటుతో మరణించడంతో ఆమె భౌతిక కాయానికి పూలమాలవేసి, కోమటిరెడ్డి గోపాల్ రెడ్డిని పరామర్శించారు భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలక మధుసూదన్ రెడ్డి, నార్కట్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తుల ఉషయ్య, జిల్లా, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువత జాబ్ మేళా సద్వినియోగం చేసుకోవాలి : మంత్రి ఉత్తమ్

హుజూర్ నగర్ టౌన్, అక్టోబర్ 22, (ప్రభాతవార్త) :

నియోజకవర్గ కేంద్రమైన హుజూర్ నగర్ పట్టణంలో ఈనెల 25 న నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళా ను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసు కొని ఉపాధి అవకాశాలు పొందా లని రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక నాయకులు అధికారు లతో కలిసి జాబ్ మేళా నిర్వహించ నున్న పెరల్ ఇన్ఫినిటీ ఇంటర్నే షనల్ స్కూల్ ప్రాంతంలో ఆయ న పర్యటించి ఏర్పాట్లను ప్రత్యే కంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ నియోజకవర్గంలో ఉపాధి కోసం ఎదురుచూస్తున్న యువ తకు ఉద్యోగ అవకాశాలు కల్పిం చాలని లక్ష్యంతో ప్రత్యేకం గా జాబ్ మేళాను ఇక్కడ ఏర్పా టు చేస్తున్నట్లు తెలిపారు.



జాబ్ మేళా గురించి అధికారులు నా యకులు గ్రామా ల్లో విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలి పారు. జాబ్ మేళా ఏర్పాట్ల విషయంలో స్థానిక నాయకుల కు అధికారులకు పలు సూచన లు చేయడంతో పాటు స్థానిక నాయకులకు కొన్ని బాధ్యతలు నిర్వహించాలని ఆదేశించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తం గా 2వేల నుంచి 3 వేల మంది యువతకు ఉద్యోగా లు కల్పించేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వి. శ్రీనివాసులు, మున్సి పల్ కమిషనర్ కే శ్రీనివాసరెడ్డి మాజీ టిపిసిసి రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఎండి అజీజ్ పాషా, జిల్లా కార్యదర్శి గేల్లి రవి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లి కార్జునరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, మండల కార్యదర్శి సమ్మెట సు బ్బారాజు,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి, నాయ కులు గంజి శివ, కోలపూడి యో హాన్, తేజా వత్ సైదులు నాయ క్,ప్రభుత్వ అధికారులు తదిత రులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలను దృష్టిలో ఉంచుకొని ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి . కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం సరైన తేమ, నాణ్యత ప్రమాణాలు కలిగి ఉన్నట్లయితే తక్షణమే కొనుగోలు చేసి మిల్లులకు తరలించా లి**



నల్గొండ. ప్రభాతవార్త .అక్టోబర్ 22

బుధవారం ఆమె దాన్యం సేకరణ పై పౌర సరఫరాలు, సంబంధిత శాఖల అధికారులతో తన ఛాంబర్ లో సమీక్షి ంచారు. ఎక్కువ రోజులు కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం ఉండడం వల్ల వర్షానికి తడిసిపోయే ప్రమాదం ఉందని, అందువల్ల వచ్చిన ధాన్యాన్ని నాణ్యత ప్రమాణాలను తనిఖీ చేసి, తేమను చూసి సరైన ప్రమాణాలతో ఉంటే తక్షణమే కొనుగోలు చేసి అప్పటికప్పుడే మిల్లులకు పంపించాలని చెప్పారు.వర్షాలను దృష్టిలో ఉంచుకొని రైతులు పూర్తి నాణ్యతతో కూడుకున్న ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని,తాలు,తరుగు ,చెత్త,చెదారం లేకుండా, అలాగే సరైన తేమ శాతంతో కొనుగోలు కేంద్రాలకు తెచ్చినట్లయితే తక్షణమే కొనుగోలు చేసేందుకు అవకాశం ఉంటుందని, లేనట్లయితే వర్షం వల్ల ధాన్యం తడిసిపోతుందని, దానివల్ల రైతులకు ,నిర్వాహకులకు ఇబ్బందులు ఏర్పడతాయని తెలిపారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె .శ్రీనివాస్ ,నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, ధాన్యం సేకరణ నల్గొండ జిల్లా ప్రత్యేక అధికారి నాగేశ్వరరావు, మార్కెటింగ్ శాఖ ఏడి ఛాయాదేవి, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ గోపికృష్ణ, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేష్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి ,జిల్లా సహకార అధికారి పత్యా నాయక్,ఆర్టీవో అధికారులు, తదితరులు ఉన్నారు.

## "మరణానంతరం కూడా జీవాన్ని పంచిన హర్ష

**మనందరికీ ప్రేరణ"మానవతా గాథ - నడింపల్లి శ్రీ హర్ష స్మరణార్థం**

నార్కెట్పల్లి ప్రభాతవార్త అక్టోబర్ 22



నార్కెట్పల్లి పట్టణానికి చెందిన నడింపల్లి శ్రీ హర్ష ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి బ్రెయిన్ డెడ్ అయ్యాడు.మానవతా విలువలకు నిదర్శనంగా, తన కుమారుడి అవయవాలను దానం చేయాలని నిర్ణయించిన తల్లిదండ్రులు సత్తయ్య(బలరాం)దంపతులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య. బుధవారం శ్రీహర్ష మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవయవ దానం చేయాలన్న శ్రీహర్ష తల్లిదండ్రుల నిర్ణయం మరో నలుగురికి ప్రాణం పోసింది – ఇది నిజమైన మానవ సేవా మహోపకారం అని ఆయన అన్నారు.ఈ సందర్భంగా హర్ష పార్థివ దేహాన్ని దర్శించి కంటతడి పెట్టుకున్నారు మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య.ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

నార్కెట్పల్లి ప్రభాతవార్త అక్టోబర్ 22

అనారోగ్యంతో మరణించిన బ్రాహ్మణ వెల్లెంల గ్రామానికి చెందిన గ్రామ పంచాయతీ మాజీ వార్డు సభ్యురాలు చిరుమర్తి ఎల్లమ్మ చిత్రపటానికి పూలమాలవేసి 5000/ రూపాయలు ఆర్థికసాయం చేసి కుటుంబ సభ్యులను పరామర్శించారునార్కట్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిరుమర్తి ధర్మయ్య, పోలే అంజయ్య, చిరుమర్తి చంద్రశేఖర్, మంద లింగయ్య, చిరుమర్తి అశోక్, బొడిగె స్వామి, చిరుమర్తి రవి, చిరుమర్తి ఉపేందర్, చిరుమర్తి యాదయ్య, చిరుమర్తి చంద్రయ్య, సోమనబోయిన



నాగరాజు,సోమనబోయిన మధు,చిరుమర్తి రమేష్, చిరుమర్తి ఠాగూర్, పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలు ఈ కేవైసీ చేయించుకోవాలి

మఠంపల్లి, అక్టోబర్ 22 ప్రభాతవార్త.

మఠంపల్లి మండల వ్యాప్తంగా అర్హులైన ఉపాధి హామీ కూలీలందరూ విధిగా ఈ కేవైసీ చేయించుకోవాలని ఉపాధి హామీ ఎపిఓ ఉమారాణి అన్నారు. బుధవారం మండలంలో పలు గ్రామాలలో ఈ కేవైసీ జరుగుతున్న విధానాన్ని ఆమె పరిశీలించారు ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఆమె మాట్లాడుతూ కూలీల హాజరు నమోదు నేరుగా కూలీల ఖాతాలు డబ్బులు జమ చేసేందుకు ఈ కేవైసీ దోహదపడుతుందని అన్నారు . పథకంలో అవినీతి జరగకుండా ఉండేందుకు కూలీల ముఖ ఫోటోను నమోదు చేయడం జరుగుతుందని ప్రతి ఒక్కరు ఈ కేవైసీ తప్పకుండా చేయించుకోవాలని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్లు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## శివాలయంలో వైభవంగా కార్తీక మాస పూజలు



హుజూర్ నగర్ టౌన్, అక్టోబర్ 22, ప్రభాతవార్త :

హుజూర్ నగర్ పట్టణంలో వేంచేసి ఉన్న శ్రీ పార్వతీ భీమలింగేశ్వర స్వామి దేవాలయంలో బుధవారం కార్తీ క మాస పూజలు వైభవంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉదయం గోపూజ, గణపతి పూజ, పుణ్యాహవాచనము, రుత్విక్ వరణము, దీక్షా ధారణ, పంచగవ్య ప్రాసన, మహన్యాస పూర్వక రుద్రాభిషేకములను ఆలయ అర్చకులు రెంటాల శ్రీనివాస శర్మ, దేవులపల్లి సుబ్రహ్మ ణ్య శర్మ లు నిర్వహించారు. అనంతరము తీర్థ,ప్రసాద విత రణ చేశారు. సాయంత్రం వేళ ఆకాశదీపం అమ్మవారికి అష్టో త్తరములు మహిళా భక్తులచే సహస్రనామ పారాయణములు నిర్వహించారు. కార్యక్రమంలో గజ్జి ప్రభాకర్ రావు, ఈవో గుజ్జుల కొండా రెడ్డి, ఆలయ కమిటీ మా జీ చైర్మన్ బెల్లంకొండ అమర్, కీత మల్లికార్జున్ రావు, కోటా సూర్య ప్రకాష్ రావు, కంచర్ల శ్రీనివాస్ రె డ్డి, చిన్నం సురేష్, పొనుగుపాటి అశోక్, నర్సింహారావు, వంకాయ ల పద్మావతి, వెంకటలక్ష్మి లు పాల్గొన్నారు.

## జాబ్ మేళా కరపత్రం ఆవిష్కరించిన మంత్రి ఉత్తమ్



హుజూర్ నగర్ టౌన్, అక్టోబర్ 22, ప్రభాతవార్త :

హుజూర్ నగర్ పట్టణంలో ఈనెల 25న శనివారం నిర్వహిం చనున్న మెగా జాబ్ మేళా కు సంబంధించి కాంగ్రెస్ పార్టీ సో షల్ సోషల్ మీడియా ఇంచార్జి దగ్గుపాటి బాబురావు ప్రత్యేకంగా ముద్రించిన కరపత్రాలను రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫ రాల శాఖ మంత్రి నలమాద ఉత్త మ్ కుమార్ రెడ్డి తన క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జాబ్ మేళా పట్ల గ్రామాల్లో పట్టణాల్లో విస్తృత ప్రచారం నిర్వహించాల ని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి, నాయకులు రెడపంగు రాము, యూత్ కస్తాల రవీందర్, రమేష్ తదిత రులు పాల్గొన్నారు

## జాబ్ మేళాలో స్థానికులకు ప్రాధాన్యతనివ్వాలి

హుజూర్ నగర్ టౌన్, అక్టోబర్ 22, ప్రభాత వార్త :

25వ తేదీన హుజూర్ న గర్ లో నిర్వహించే జాబ్ మేళాలో స్థానిక నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే విషయంలో మొదటి ప్రాధాన్యత ఇచ్చే విధంగా కృషి చేయాలని బిజెపి పట్టణ పార్టీ అధ్యక్షుడు కొండ హరీష్ గౌడ్ కోరారు. బుధవారం నిర్వహించి న పట్టణ బిజెపి పార్టీ సమావే శంలో ఆయన మాట్లాడుతూ స్థానికంగా ఉన్న సిమెంటు ఇతర పరిశ్రమ ల్లో నిరుద్యోగ యువత కు ఉపాధి అవకాశాలు కల్పించే లా చర్యలు తీసుకోవాలని ప్రభు త్వాన్ని కోరారు. ఈ కార్యక్రమం లో బిజెపి పట్టణ ప్రధాన కార్య దర్శి గుండా గోపి, విజయ్, బల వంత్ సింగ్, గుండా నాగరాజు, ఉపేందర్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఆరోగ్యానికి కాంగ్రెస్ పార్టీ పెద్దపేట..

## ఎమ్మెల్యే మందుల సామేల్..

నూతనకల్.. అక్టోబర్ 22 ప్రభాతవార్త..

ప్రజా ఆరోగ్యానికి కాంగ్రెస్ పార్టీ పెద్దపీట వేస్తుందని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అన్నారు.బుధవారం మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని మిర్యాల గ్రామంలో 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి ఒక్కో భవనానికి 20 లక్షల వ్యయంతో నిర్మించనున్న ఆరోగ్య ఉప కేంద్రం భవనాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.అనంతరం మండల కేంద్రంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధుల నుండి పది లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రజలందరూ ఆరోగ్యంగా, సుఖ సంతోషాలతో నివసించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటుచేసి వైద్య సదుపాయాలను అధినాతన పద్దతులలో అందించి ప్రజా ఆరోగ్య శ్రేయస్సే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్ పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్,తుంగతుర్తి నియోజకవర్గ సేవాదళ్ అధ్యక్షులు పాల్వాయి నాగరాజు,డిసిసి ప్రధాన కార్యదర్శి గుగులోతు కృష్ణ నాయక్, తొనుకునూరి సైదులు గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి బంటు బద్రి,నాయకులు కట్ట మల్లారెడ్డి, చురకంటి చంద్రారెడ్డి,దరిపెల్లి వీరన్న,పన్నాల మల్లారెడ్డి, ఉప్పుల పాపయ్య,కాటేపల్లి దేవకుమార్,గ్రామ శాఖ అధ్యక్షులు బొడ్డుపల్లి అంజయ్య, జటంగి గణేష్ యాదవ్, నకిరేకంటి మధు,శ్రీకాంత్,మహేష్, ఇరుగు కిరణ్ కుమార్,కనకటి పళ్ళ వెంకన్న,అనంతుల శ్రీను, బంటు క్రాంతి కుమార్,అనంతుల నాగలింగం,కొరివి గంగయ్య, సాబాది వాసు,అశోక్ రెడ్డి, తహసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో సునీత,పి ఆర్ డి ఈ లింగా నాయక్, ఏఈ కళ్యాణ్, సిహెచ్ఓ చరణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## నిరుద్యోగ యువత జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోవాలి..

నూతనకల్.. అక్టోబర్ 22 ప్రభాతవార్త..

నిరుద్యోగ యువత జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో సునీత లు అన్నారు. ఈనెల 25న హుజూర్నగర్ లో నిర్వహించే మెగా జాబ్ మేళాలో నిరుద్యోగ యువత పాల్గొని ఉద్యోగాన్ని పొంది తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని మండల పరిషత్ కార్యాలయంలో నిరుద్యోగ యువతకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి వారితో మాట్లాడారు.సుమారు 150 కంపెనీలు ఈ జాబు మేళాలో పాల్గొనడం జరుగుతుందని, దాదాపుగా 2000 నుంచి 5000 ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు.25న ఉదయం 9 గంటల వరకు జాబ్ మేళా కార్యక్రమంలో పాల్గొని ఉద్యోగాలను పొందాలని వారికి సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీవో శశికళ,పంచాయతీ కార్యద ర్శులు,కార్యాలయ సిబ్బంది, నిరుద్యోగ యువత తదితరులు పాల్గొన్నారు .చేసుకోవాలి..నూతనకల్..మేజర్ న్యూస్..నిరుద్యోగ యువత జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో సునీత లు అన్నారు. ఈనెల 25న హుజూర్నగర్ లో నిర్వహించే మెగా జాబ్ మేళాలో నిరుద్యోగ యువత పాల్గొని ఉద్యోగాన్ని పొంది తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని మండల పరిషత్ కార్యాలయంలో నిరుద్యోగ యువతకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి వారితో మాట్లాడారు.సుమారు 150 కంపెనీలు ఈ జాబు మేళాలో పాల్గొనడం జరుగుతుందని, దాదాపుగా 2000 నుంచి 5000 ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు.25న ఉదయం 9 గంటల వరకు జాబ్ మేళా కార్యక్రమంలో పాల్గొని ఉద్యోగాలను పొందాలని వారికి సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీవో శశికళ,పంచాయతీ కార్యదర్శులు,కార్యాలయ సిబ్బంది, నిరుద్యోగ యువత తదితరులు పాల్గొన్నారు.




## ధాన్యం కొనుగోళ్లు సాఫీగా జరిగేలా చూడాలి: జిల్లా కలెక్టర్ హనుమంతరావు

రామన్నపేట, అక్టోబర్ 22 ప్రభాతవార్త

రైతులు పండించిన ధాన్యాన్ని ఏ ఒక్క గింజ కూడా వదలకుండా ధాన్యం కొనుగోళ్లు సాఫీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అధికారులను ఆదేశించారు. బుధవారం మండలంలోని దుబ్బాక గ్రామంలో ఉన్న ఎఫ్. పి .ఓ ధాన్యం



కొనుగోలు కేంద్రాన్ని వారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇప్పటివరకు ఎన్ని ధాన్యం కుప్పలు వచ్చాయని, వచ్చిన ధాన్యం కుప్పలు అన్నిటిని తేమ శాతం చెక్ చేశారా లేదా అని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. తేమ శాతం వచ్చిన ధాన్యం కుప్పలను ఎప్పటికప్పుడు తూకం వేసి లారీల్లో లోడ్ చేసి సంబంధిత మిల్లులకు పంపించాలని ఈ విషయంలో ఎటువంటి అలసత్వం వహించారని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో దాన్యం నిల్వలు ఉండటానికి వీలులేదని, ఎప్పటికప్పుడు ధాన్యాన్ని తూకం వేసి అప్పుడే పంపాలన్నారు. రైతులు టార్పాలిన్ కవర్లను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. కలెక్టర్ వెంట స్థానిక తాసిల్దార్ లాల్ బహదూర్, సంబంధిత అధికారులు, రైతులు ఉన్నారు.

## గురుకులం, పలు హాస్టల్లో సివిల్ కోర్టు జడ్జి ఆకస్మిక తనిఖీలు

రామన్నపేట, అక్టోబర్ 22 ప్రభాతవార్త

మండల పరిధిలోని జనంపల్లి తెలంగాణ గురుకుల పాఠశాల, మండల కేంద్రంలోని ఎస్సీ బాలికల వసతి గృహం, బీసీ బాలిక వసతి గృహాలను బుధవారం మండల న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్, సీనియర్ సివిల్ కోర్టు జడ్జి జి.సబిత ఆకస్మికంగా తనిఖీ లు నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడ విద్యార్థులకి, కల్పిస్తున్న వసతులు, సౌకర్యాలు, మౌలిక సదుపాయాలను పరిశీలించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వారికి మధ్యాహ్న భోజన వంటలను పరిశీలించారు. వసతి గృహంలోనివిద్యార్థులు ఉపయోగించే వాష్ రూమ్, టాయిలెట్స్, డార్మెట్ హాల్, క్లీనింగ్, అన్నిటిని క్షుణ్ణంగా పరిశీలించి, విద్యార్థులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎస్సీ హాస్టల్లో కిచెన్, విద్యార్థులకి భోజన సదుపాయం, పడక గదులు, ప్రాంగణ పరిసరాలు ప్రాంతాలను పరిశీలి ంచారు. అనంతరం బీసీ బాలికల వసతి గృహం నందు ఆకస్మికంగా తనిఖీ చేసి హాస్టల్ అడ్మిషన్ వివరాలు, విద్యార్థులకి కల్పిస్తున్న వసతులు, సౌకర్యాలు, మౌలిక సదుపాయాలు, పరిసర ప్రాంతాలు, వంట గది, డార్మెట్ రూమ్ లు పరిశీలించి, విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ సభ్యులు బత్తుల గణేష్, నాగేష్, పాఠశాల సిబ్బంది, కోర్టు సిబ్బంది, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఉన్నత లక్ష్యాలను చేరుకోవడానికి విద్యార్థులు కృషి చేయాలి: జిల్లా కలెక్టర్

రామన్నపేట, అక్టోబర్ 22 ప్రభాతవార్త

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవడానికి వాటి సాధన కోసం నిరంతరం కృషి చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్లో వారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఎంత మంది ఉపాధ్యాయులు ఉన్నారని అందరూ వస్తున్నారా లేదా అని ఆరా తీశారు. అలాగే ఉపాధ్యాయుల అటెండెన్స్ రిజిస్టర్ను తనిఖీ చేసి ఎటువంటి అనుమతి లేకుండా పాఠశాలకు రాని సిబ్బందిని వెంటనే సస్పెండ్ చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. పాఠశాలలో మొత్తం ఎంత మంది విద్యార్థులు ఉన్నారని అందులో 10వ తరగతి చదివే విద్యార్థులు ఎంతమంది ఉన్నారని ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు విద్యార్థులకు రోజు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందిస్తున్నారా లేదా అని విద్యార్థుల ద్వారా తెలుసుకున్నారు నేను ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన రుచికరమైన భోజనం అందించాలని సూచించారు పదవ తరగతి విద్యార్థులకు కలెక్టర్ గణిత పాఠాలు వారికి అర్థమయ్యే రీతిలో బోధించి, విద్యార్థుల చేత లెక్కలను చేయించారు. విద్యార్థులందరూ ఇప్పటి నుండే వార్షిక పరీక్షలకు సంసిద్ధం కావాలని, బాగా చదివి పరీక్షలు రాసి మంచి మార్కులు తెచ్చుకుంటే మన జిల్లాకు మంచి పేరు వస్తుందని విద్యార్థులకు ఈ సందర్భంగా గుర్తు చేశారు. పాఠశాలకు రాని విద్యార్థుల తల్లిదండ్రులకు ఫోన్ చేసి తమ పిల్లలు ఎందుకు రాలేదని వారిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ఎవరూ కూడా స్కూలుకు రాకుండా ఉండకూడదని తెలిపారు. ఆయన వెంట తాసిల్దార్ లాల్ బహదూర్, పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు జరీనా ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.



## రైస్ మిల్లర్లు కచ్చితంగా బ్యాంక్ గ్యారెంటీలు చెల్లించాల్సిందే

### జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ జి .వీరారెడ్డి

### మిగిలిన సీఎం ఆర్ ను నిర్ణీత గడువులో పూర్తి చేయాలి

భువనగిరి, అక్టోబర్ 22 ప్రభాతవార్త:

జిల్లాలోని రైస్ మిల్లర్లు అందరూ కచ్చితంగా బ్యాంకు గ్యారంటీ లు చెల్లించాల్సిందే నని జిల్లా రెవిన్యూ అదరపు కలెక్టర్ జి. వీరారెడ్డి అన్నారు. బుధవారం ఆయజిల్లాలోని రైస్ మిల్లర్లతో పెండింగ్ సీఎంఆర్ ,బ్యాంక్ గ్యారెంటీలు , అగ్రిమెంట్ల అంశాలపై జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కమిషనర్ (పౌర సరఫరాలు) ఆదేశాల మేరకు అన్ని రైస్ మిల్లర్లు తక్షణమే అగ్రిమెంట్లు ,బ్యాంక్ గ్యారెంటీలు సమర్పించవలసినదిగా సూచించారు. ఖరీఫ్ 2024-25 సీజన్కు సంబంధించి 91 శాతం సీఎంఆర్ డెలివరీ పూర్తయిందని, మిగిలిన మొత్తాన్ని ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా పూర్తిచేయాలని మిల్లర్లకు ఆదేశాలు జారీ చేశారు.సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి రోజా రాణి పౌర సరఫరాల మేనేజర్ హరికృష్ణ పౌర సరఫరాల సంస్థ సిబ్బంది, మిల్లర్లు పాల్గొన్నారు.

